## హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమానికి సిద్ధం కావాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష




అమరచింత వనపర్తి డిసెంబర్ 20 జనం రిపోర్టర్: హక్కుల సాధనకై కార్మికులు ఉద్యమ బాటకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ వనపర్తి జిల్లా కార్యదర్శి మోష పిలుపునిచ్చారు. అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా రెండవ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బీడీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు.

ప్రతి కార్మికునికి ప్రావిడెంట్ ఫండ్, గ్రాడ్యుటి చట్ట ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ చేసే ప్రతి కార్మికునికి జీవన భృతి ఇవ్వాలని ,ఇందిరమ్మ ఇళ్ల కొరకు 5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల కేంద్ర ప్రభుత్వం మొత్తం 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మిక ఆసుపత్రులకు తగిన నిధులు బీడీ కార్మిక ఆసుపత్రుల్లో అన్ని రకాల టెస్టులు నిర్వహిస్తూ చికిత్స అందించాలి . మహిళల ప్రసూతికి, పిల్లల స్కాలర్షిప్ లను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి శ్రీహరి సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు బీడీ సంఘం జిల్లా నాయకులు శ్యాంసుందర్, ఏఐటీయూసీ నాయకులు నరసింహ శెట్టి, భరత్, భాస్కర్ ,డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్, ఎర్రన్న, రఘు కార్మికులు పాల్గొన్నారు.

## కేరళ వామపక్ష ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేసే విధానాన్ని మానుకోవాలి....

**పెండింగ్లో ఉన్న కనీస వేతన జీవో 26,000/- రూ నిర్ణయించి అమలు చేయాలి....**



**రామగుండం /డిసెంబర్ 20(జనం రిపోర్టర్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తూ, కేరళ వామపక్ష ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేసే విధానాన్ని మానుకోవాలని, దేశంలోనే అసంఘటిత రంగ కార్మికుల గత4 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న కనీస వేతన జీవో 26,000/- రూ నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ, కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతు.. కేంద్రాల్లోని బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి కార్పొరేట్ అనుకూల విధానాలకు ప్రత్యామ్నాయంగా కేరళలో వాముపక్ష ప్రభుత్వం తనకున్న పరిమితులు, వనరులు ,అధికారాలతో ప్రజలకు మేలు చేస్తున్నదని, బిజెపి ప్రభుత్వం కేరళకు సహకరించకుండా వారి హక్కులను హరిస్తూ, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పెడుతూ, రాజకీయంగా దాడి చేస్తున్నదని మండిపడ్డారు.కేరళకు న్యాయబద్ధంగా రావలసిన వాటాల ప్రకారంగా నిధులు కేటాయించకుండా, ఆర్థికంగా ఇబ్బందులు సృష్టిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా కేరళ ప్రజల హక్కులకు అండగా, ప్రజలంతా నిలబడాలని వామపక్ష ప్రత్యామ్నాయ విధానాలను బలపరుద్దామని తెలియజేస్తూ, సిఐటియు,ఎఐకెఎస్ ,ఏఐఏడబ్ల్యూయు అఖిలభారత కమిటీల పిలుపుమేరకు, తెలంగాణ రాష్ట్రంలో 2024 డిసెంబర్ 11 -21 వరకు కేరళ సంఘీభావ దినం పాటించాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కాదశి మల్లేష్, ఎండి యాకూబ్, ఎండి షమీమ్, ఎం రవి,కనకయ్య, మల్లయ్య, సంపత్, సత్తయ్య, హనుమయ్య, మహమూద్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పై పొన్నూరులో భారీ అవగాహన ర్యాలీ



పొన్నూరు డిసెంబర్ 20. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకుపొన్నూరు పట్టణం అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం సైబర్ నేరాలపై అర్బన్ సీఐ రవి కిరణ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్మించి ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. అపరిచిత ఫోన్ కాల్స్ తీయరాదని, కొత్తయాప్ లు డౌన్లోడ్ చేసుకోరాదని సైబర్ నేరగాళ్లు వివిధ పద్ధతులలో నగదు దోపిడీ పై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి.పదవి నుంచి తక్షణమే భర్తరఫ్ చేసి, క్షమాపణ చెప్పాలి...

**మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య....**



**రామగుండం /డిసెంబర్ 20(జనం రిపోర్టర్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమీత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.బుధవారం పార్లమెంట్ లో కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న అమిత్ షా సభలో భారతరత్న , భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ కించపరచడం జరిగింది. పదేపదే సభలో అంబేద్కర్ అంబేద్కర్ అనే బదులు దేవుడి పేరు కోరికలైనా తీరుస్తాడు అంటూ సంబోధిస్తూ అవమానపరచడం జరిగింది. ఈరోజు భారతదేశంలో అందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, ప్రేమ పూర్వక వాతావరణం,లో జీవించడానికి కారణమై భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని నిరసనగా శుక్రవారం పాలకుర్తి మండలం కన్నాల"అంబేద్కర్ కాలనీ బాబాసాహెబ్ విగ్రహం ముందు నిరసన తెలుపుతూ, నినాదాలు చేయడం జరిగింది.కన్నాల గ్రామ మాల సంఘం అధ్యక్షుడు బుట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో... మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య, బుట్టి కృష్ణ ప్రసాద్, దేవి శ్రీనివాస్, బుట్టి మీణయ్య, ఇటుకల రమ్య, కాసర్ల ఆదిత్య, దేవి వినీత్, రాజేశ్వరి, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని లో ఉన్న హిందూ స్మశాన వాటికను, సింగరేణి దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలి....

హిందూ స్మశాన వాటికను సందర్శించిన జి.ఎం.లలిత కుమార్ తో పాటు మున్సిపల్ అధికారులు.... -మద్దెల దినేష్....



**రామగుండం /డిసెంబర్ 20(జనం రిపోర్టర్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న హిందూ స్మశాన వాటికను సింగరేణి యాజమాన్యం దత్తత తీసుకుని, అభివృద్ధి చేయాలని సిపిఐ అనుబంధ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ ఒక ప్రకటన లో కోరారు. శుక్రవారం ఆయన సింగరేణి ఆర్జీ వన్ జి.ఎం. లలిత్ కుమార్ తో పాటు, మున్సిపల్ అధికారులతో కలిసి హిందూ స్మశాన వాటికను సందర్శించి, స్మశాన వాటికలో లో ఉన్న సమస్యలను వారి దృష్టి కి తీసుకెళ్ళి, అనంతరం ఆయన మాట్లాడుతూ... హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు చేయడానికి వచ్చే ప్రజలు అనేక సమస్యల్ని ఎద్కుంటున్నారని ముఖ్యంగా మరణించిన వారి శవాలను తీసుకెళ్ళడానికి రోడ్డు సౌకర్యం లేదని, అంతా గుంతల మయంగా మారిందని, అదేవిధంగా త్రాగు నీటి సౌకర్యం లేదని, దహన సంస్కారాల అనంతరం స్నానాలు చేసేందుకు సౌకర్యం లేదని ఆయన వారి దృష్టి కి తీసుకెళ్ళారు. గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి, ఇతర పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు వృత్తి రీత్యా ఇక్కడ సంవత్సరాల తరబడి ఉంటున్నారని, వారి ఇంట్లో ఇతరత్రా కారణాల వల్ల మరణించిన వారి అంత్యక్రియలు చేయడానికి ఇక్కడి స్మశాన వాటికకు రావడం జరుగుతుందని, ఇక్కడ హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు చేయడానికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కనుక యాజమాన్యం హిందూ స్మశాన వాటికను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంశాఖ మంత్రి పదవిని సస్పెండ్ చేయాలి




రేపల్లె డిసెంబర్20 జనం రిపోర్టర్: మనువాద మతోన్మాద అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన అహంకార వ్యాఖ్యలపై దళిత..ప్రజాసంఘాల నిరసనలి .. బాపట్ల జిల్లా రేపల్లె తాలూకా సెంటర్ లో దుని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత అంబేద్కర్ ప్రజాసంఘాల నేతలు నిరసన తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వ్యవస్థలోని ప్రధాన భాగమైన పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ బద్ధంగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై హెూంశాఖ మంత్రిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన అమిత్ షా అహంకారంతో అంబేద్కర్ ఏమైనా దేవుడా!ఆయనను పదే పదే స్మరిస్తున్నారు మీకు పుణ్యం రావాలంటే హిందూ మతంలో ఏదో ఒక దేవుడిని స్మరిస్తే ఏడు జన్మల వరకు పుణ్యం వస్తుందని ఏగతాళి చేస్తూ చేసిన అహంకార వ్యాఖ్యల్ని నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాలు నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ రేపల్లె నియోజకవర్గం ఇన్చార్జి దోవా రమేష్ రాంజీ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కె వి పి ఎస్) రేపల్లె ఉపాధ్యక్షులు సిహెచ్.మణిలాల్ లు మట్లాడుతూ వెంటనే అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వం రద్దుచేయాలని, కేంద్ర హెూం శాఖ మంత్రి పదవి నుంచి సస్పెండ్ చేయాలని,అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రధానమంత్రిగా కొనసాగుతున్న ప్రధానమంత్రి వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా మాటలలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఆయన ఏర్పాటు చేసిన పార్లమెంట్ లో మంత్రిగా ఉన్నా నువు అంబేద్కర్ పేరును పదే,పదే మాట్లాడితే నీకు చాలాబాధగా ఉందనటంసిగ్గుచేటు, అలాంటిప్పుడు ఆయన ఏర్పాటు చేసిన రాజ్యాంగంలో వ్యవస్థలో మంత్రిగా ఎందుకు ఉంటున్నావు,ఎన్నికల్లో పోటీ చెయ్యకుండా కనీసం వార్డు మెంబరు కూడా కాలేవు.నీవు అనుభవిస్తున్న పదవులు అధికారం హెూదా అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తీసుకొచ్చిన హక్కు మాత్రమేనన్నారు. చివరికి నీకు మాట్లాడే హక్కును కల్పించింది కూడా అంబేద్కర్మాత్రమేనన్నారు. ప్రపంచంలో నీ మతం తెలియని ప్రజలు కొట్లాది మంది ఉన్నారు కానీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భావజాలం ప్రపంచం వ్యాప్తంగా ఆమోదించబడినదని అందుకు ప్రపంచవ్యాప్తంగా నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహాలే సాక్ష్యం అన్నారు. అమిత్ షా అంబేద్కర్ గారిని అవమానించడం అంటే భారత రాజ్యాంగాన్ని విస్మరించటమేనని రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన హక్కులని హరించి ప్రజల మధ్య చీలికలు తెచ్చి ఒకే దేశం ,ఒకే పన్ను ఒకే ఎన్నికలు ఒకే మతం అనే పేరుతో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయాలనుకునే బిజెపి మతోన్మాద విధానాలు నుండి దేశాన్ని అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం కాపాడుతుంది కాబట్టి చేతకాని బీజేపీ నేత అమిత్ షా అంబేద్కర్ ని తక్కువ చేసిమాట్లాడుతున్నారనీ విమర్శించారు. దేశంలో బిజెపి రాజకీయ ఎదుగుదల కోసం అంబేద్కర్ కి దేవుడికి పోలిక చేసి మాట్లాడడం భారత ప్రజలు అందరిని అవమానించడమే అని, ప్రజలు ఎవరి దేవుళ్లను లౌకిక భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కు ద్వార వాళ్ళు స్మరించుకుంటారని, బిజెపి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. అంబేద్కర్ ని కించపరచడానికి దేవుని మధ్యలోకి లాగటం అంటే రాజకీయాల కోసం బిజెపి ఎంతకైనా తెగబడుతుందని ప్రజలందరూ అర్థం చేసుకోవాలని అమిత్ షా వ్యాఖ్యల పట్ల ప్రజాస్వామ్య రక్షణకోసం ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక, అంబేద్కర్,ప్రజా సంఘాలు నేతలు న్యాయవాదులు దారం సాంబశివరావు, కర్రా ప్రతాప్ తెనాలి దీన రాజు నల్లూరి వెంకటేశ్వరరావు డి కృష్ణప్రసాద్ నీలా జోజి బాబు నలిగిలి సురేష్ బీఎస్పీ నాయకులు కట్టుపల్లి సుధీర్ నేరుసు వెంకటరావు నాయుడు పి సుబ్బారావు కె.వి లక్ష్మణరావు కె ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు...

## సంక్షేమ పథకాలు జర్నలిస్టుల అందరికీ అందాలి

**-టీఎస్ జేయు అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని**

**జర్నలిస్ట్ రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి**

**చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చెపట్టాలి**



తకోరుట్ల, డిసెంబర్ 20 జనం రిపోర్టర్ : ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న పాత్రికేయుల కోసం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అమలు చేస్తున్నట్లుగా జర్నలిస్టు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. టి ఎస్ జే యు కోరుట్ల నియోజకవర్గ కమిటీ ఎన్నిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యక్షతన మెట్ పల్లి వి.ఎం.ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ 10 లక్షల రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని, అక్రిడేషన్ల కమిటీలు పునరుద్ధరణ చేసి జర్నలిస్ట్ లందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలనికోరారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా జర్నలిస్ట్ సంక్షేమ పథకాలను జర్నలిస్టుల అందరికీ అందేలా చూడాలని తెలిపారు. రాబోయే అక్రిడేషన్ కమిటీలలో అన్ని జర్నలిస్టు సంఘాలకు భాగస్వామ్యం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ కోరుట్ల కార్యవర్గం ప్రకటించారు. దీకొండ మురళి - గౌరవ అధ్యక్షులు, జోరిగే శ్రీనివాస్ -అధ్యక్షులు, తరి రాజశేఖర్ -ప్రధాన కార్యదర్శి, 1)పఠాన్ ఫిరోజ్ ఖాన్, 2)పింజారి శివ - ఉపాధ్యక్షులు, నరేష్ - సహాయ కార్యదర్శి. ఓంకారి శ్రీనివాస్ - కోశాధికారి, బోడ దివాకర్ -ఆర్గనైజింగ్ సెక్రటరీ, జాకీర్ హుస్సేన్ -ఆర్గనైజింగ్ సెక్రటరీ, రవి రాజ్ - మీడియా ఇంచార్జ్, ఈసీ మెంబెర్స్ : పండిత్ రాజేందర్, గట్ల శ్రీనివాస్, గణేష్, సయ్యద్ ఫిరోజ్, సభ్యులు రమేష్, సునీల్, నాగేష్, అశోక్, మహేశ్వర్, రవీందర్, సంజీవ్, హరీష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గాజుల మహేష్, కదార్ల రంజిత్ పాల్గొన్నారు.

## హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

జాతీయ మానవ ఐక్యవేదిక డిమాండ్



అమరచింత వనపర్తి డిసెంబర్ 20 జనం రిపోర్టర్: హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల నిరసిస్తూ శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక నిరసన వ్యక్తం చేసింది. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ మీద చేసిన వాక్యాలకు మాదారి భోజరాజు తీవ్రంగా ఖండించారు. అమిత్ షా ఖబర్దార్ అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ గురించి కొన్ని విషయాలు చెబుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే చాలామంది ఉద్యోగలుగా రాజకీయ నాయకులుగా పదోన్నతులు పొంది ఉన్నారు, అదే భగవద్గీత చదివిన వాళ్లు ఇప్పటివరకు కూడా రాజకీయ నాయకులుగా ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్లుగా అయినటువంటి దాఖలాలు లేవు అని తెలుపుతూ తీవ్ర నీరసన వ్యక్తం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా జాతీయ మాలల ఐక్యవేదిక సభ్యులు కోడె రంగస్వామి మాదారి రఘురాం చార గుండ్ల కురుమూర్తి నరేష్ బండారు రాజ్ కుమార్ గుర్రాల నరసింహులు చారగుండ్ల యాదగిరి మాదారి బాలస్వామి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని చేయడం జరిగింది

## ధనుర్ మాసం సందర్భంగా 6వ పాశురం



రేపల్లె డిసెంబరు 20 జనం రిపోర్టర్: ధనుర్ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక ఉప్పాడి రోడ్లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరిస్తున్నారని ప్రధాన అర్చకులు తెలియజేశారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ పుళ్ళుమ్ శిలుమ్బినకాణ్ పుళ్ళరైయన్ కోయిలిల్ వెళ్లైవిళిశఙ్గిన్ పేరరవమ్ కేట్టిలైయో పిళ్ళాయ్! ఎళున్దిరాయ్ పేయ్ ములైన్జ్ఞణ్డు కళ్ళచ్చగడమ్ కలక్కళియక్కాలోచ్చి వెళ్లత్తరవిల్ తుయిలమర్ న్దవిత్తినై ఉళ్ళత్తు క్కొణ్డు మునివర్ గళుమ్ యోగిగళుమ్ మెళ్ళ వెళున్దు అరియెన్ఱ పేరరవమ్ ఉళ్ళమ్ పుగున్దు కుళిర్ న్దేలో రెమ్బావాయ్ భక్తులకు శ్లోకం చెబుతూ శ్లోకం యొక్క భావాన్ని వివరించారు అందరికంటె ముందుగనే మేల్కొన్నవారు, ఇంకను నిద్రిస్తున్న ఒక గోపికను లేవకుండటాన్ని గమనించి 'తెల్లవారిందమ్మా! ఇక లేచిరావే!' అని లేపుచున్నారు. వేకువనే మేల్కొన్న పక్షులు ఒకరినొకరు పిలుచుకొంటూ 'మేతకు పోదాం రండర్రా!' అంటూ కూస్తూ పోతున్నాయి. అరే! పక్షిరాజు గరుత్మంతునికి రాజైన ఆ శ్రీమన్నారాయణుని కోవెలలో మ్రోగిన శంఖధ్వనిని నీవు విన లేదా? ఓసీ! పిచ్చిపిల్లా! (భగవద్విషయము నెరుగనిదానా!) లేచి రావమ్మా! ఇదిగో పూతనస్తనముల యందున్న విషాన్ని ఆరగించినవాడు, తనను చంపటానికి వచ్చిన శకటాసురుని కీళ్ళూడునట్లు తన కాళ్లతో తన్నినవాడు యైన ఈ శ్రీకృష్ణుడే ఆ పాల సముద్రంలో ఆదిశేషునిపై హాయిగా యోగనిద్రలో శయనించిన శ్రీమన్నారాయణుడు. ఆ శ్రీమన్నారాయణుడినే యోగులు, ఋషులు తమ హృదయాలలో నిల్పుకొన్నారు. అతనికి శ్రమ కలుగకుండునట్లుగ మెల్లగ 'హరీ! హరీ! అని అతనిని స్మరిస్తూ చేసిన ధ్వని పెద్దగా ధ్వనించి మా హృదయాలను చేరి చల్లబరిచింది. వణికించింది. మేమంతా మేల్కొన్నాము. మరి నీవుమాత్రము కదలక అట్లే పరుంటివేమమ్మా! ఇదీ నీకు వినబడలేదా! రమ్మూ! రమ్మూ! మాతో గూడి వ్రతము చేయుము.అనితెలియజేశారు

## పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం సిగ్గుచేటు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల జనం రిపోర్టర్ డిసెంబర్ 20: పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన మున్సిపాలిటీల ఏర్పాటులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల అనుబంధం గ్రామాలను నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాల ప్రజలను పన్నుల పేరుతో నిరుపేద ప్రజల నడ్డి విరిచేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల అనుబంధ గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం కారణంగా.. ఉపాధి హామీ పనులు నిలిచిపోవడమే కాక రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వాపోయారు. అంతేకాక పన్నులు తీవ్రస్థాయిలో పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. దేశంలోనే వ్యవసాయ ఆదర్శ మండలంగా పేరు గాంచిన గుమ్మడిదల అనుబంధ గ్రామాలను గ్రామాలుగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## 30.వేలమంది కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కల్వకుంట్ల కవిత కి వినతి పత్రం అందజేత..

సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్...



**రామగుండం/డిసెంబర్ 20(జనం రిపోర్టర్):** సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టి -ఐఎఫ్టియు అను బంధం)ఆధ్వర్యంలో... సింగరేణిలో పనిచేస్తున్న అన్నివిభాగాలకు చెందిన 30 వేలమంది కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, సింగరేణి చైర్మన్ కార్యాలయంలో , శాసన మండల సభ్యురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత ని శుక్రవారం హైదరాబాద్ లో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని,కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రతినిధి వర్గం జిఎల్ బికెఎస్ అధ్యక్షులు ఎస్. వేంకటేశ్వర రావు ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్ష, కార్యదర్శులు జే.సీతారామయ్య, ఎండి. రాసుద్దీన్, ఐఎఫ్టియు రాష్ట్ర,అధ్యక్ష కార్యదర్శులు జి.అనురాధ, ఎం.శ్రీనివాస్, యూనియన్ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ కలసి కార్మికుల సమస్యలు వారికి వివరించారు.ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ..సింగరేణిలో అన్నివిభాగాల లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ 5000 రూపాయల బోనస్ ను వెంటనే చెల్లించాలి, సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలి,ఓ బి డ్రైవర్లకు ఆపరేటర్లుగా గుర్తించాలి, రక్షణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలి, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాన్ని ఆదుకోవాలి, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, సింగరేణిలో 2013 నుంచి అమలు చేయాలని జేబీసీసీఐ నిర్ణయించిన హైపర్ వేతనాలను చెల్లించాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం సింగరేణిలో అమలు చేయాలి, అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్, బోనస్, సెలవులు,యూనిఫామ్, 8గంటల పని, హాస్పిటల్ తదితర సౌకర్యాలను అమలు చేయాలి, సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయాలి, సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులను, కన్వినెన్స్, ఔట్ సోర్సింగ్ వాహనాల డ్రైవర్లను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి, సింగరేణిలో అమలుజరుగుతున్న వేతనాలు, సౌకర్యాలని అమలుచేయాలి, సింగరేణి వ్యాప్తంగా రైల్వే సైడింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ చట్టబద్ధ హక్కులను అమలు చేయాలి, గనులు ఓపెన్ కాస్టుల వల్ల భూములు,ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పర్మినెంటు ఉద్యోగం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రతినిధి వర్గంలో సింగరేణి కొత్తగూడెం రిజీయన్, రామగుండం రీజియన్, బెల్లంపల్లి రీజియన్ల నుండి యూనియన్ నాయకులు కె.వాసు, ఎ.మంగీలాల్, ఈ. రాజేందర్, మేకల రామన్న, నర్సింగ్, చారి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచితకుట్టు మిషన్ గురించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హార్డ్ కాపీలను జిల్లాలోని మైనారిటీ సంక్షేమ కార్యాలయంలోసమర్పించాల్సిన అవసరం లేదని ఆ శాఖ అధికారి కె.హనుమంత్ రావు ద్వారా తెలియజేశారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 (జనం రిపోర్టర్): కుట్టు యంత్రాల కోసం %స్త్రశీఎఎం% వెబ్ పోర్టల్లో తమ దరఖాస్తులను నమోదు చేసుకుంటున్న మైనారిటీ దరఖాస్తుదారులందరూ తమ దరఖాస్తు ఫారమ్ల హార్డ్ కాపీలను జిల్లాల్లోని డి ఎండబ్ల్యూ లకు సమర్పించాల్సిన అవసరం లేదని దీని ద్వారా తెలియజేయబడింది.

## జిల్లా లో బ్యాంక్ లింకేజి , శ్రీనిధి రుణాల పంపిణి త్వరితగతిన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు....



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 (జనం రిపోర్టర్): శుక్రవారం కల్లెక్టరేట్ కాన్ఫరెన్సు హాలు నందు గ్రామీణ అభివృధి అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ మహిళా సంఘాలు లోను భీమా ను వినియోగించుకోవాలని తెలిపారు. 60 సంవత్సరాల లోపు ఉన్న మహిళ సంఘ సబ్యులు తీసుకున్న బ్యాంక్ రుణాలకు ప్రభుత్వం తేది 14-03-2024 నుండి ఉచిత లోను సౌకర్యం కల్పించిందని, మరియు ప్రమాద భీమా పథకాన్ని అమలు చేస్తుందని అయన తెలిపారు. లోను భీమా తీసుకున్న సభ్యురాలు చనిపోతే ఆమె యొక్క లోను కు సంబంధించిన ధృవీకరణ పత్రాలు మండల సమైఖ్య లో సమర్పించి లబ్ది పొందాలని అయన సూచించారు.



జిల్లాలో బ్యాంకు లింకేజి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు టార్గెట్ ప్రకారం రుణాలను అందించాలని, జిల్లా లక్ష్యాలను సాధించాలని ఆన్నారు జిల్లాలో మహిళా సమాఖ్య సంఘాలకు బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలను టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ.లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి వారము గ్రామీణ అభివృది అధికారి అధ్వర్యంలో క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు. లోన్లు తీసుకునేటప్పుడు ఏవైనా సమస్యలు ఏర్పడితే అధికారి దృష్టికి తీసుకురావాలని, క్లెయిమ్ లకు సంబంధించిన రిపోర్ట్ సబ్మిట్ చేయాలనీ ఆదేశించారు. లోన్ల పై అందరికి అర్థమయ్యేటట్లు చెప్పి, బ్యాంక్ లింకేజి రికవరీ లు 100 శాతం పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. టూవీలర్ పైన మొబైల్ క్యాంటీన్ , బ్రౌన్ రైసు, మిల్లెట్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృధి అధికారి శ్రీనివాస్ , అదనపు పి డి సరోజ, శ్రీనిధి ఆర్ ఎం ఉదయకుమారి ,డి పి ఎం లు , ఎ పి ఎం లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 27వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ వేడుకలు

### నందిగామ పట్టణంలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభించిన విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

### క్రీడలతో విద్యార్థినులకు మానసికోల్లాసం : తంగిరాల సౌమ్య





ఎన్టీఆర్ జిల్లా, నందిగామ /డిసెంబర్ 20(జనం రిపోర్టర్): గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి హాజరయ్యారు. వీరు తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించి తదుపరి క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ క్రమంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... యువత భవిష్యత్తు అంతా డీప్ టెక్నాలజీ, కృత్రిమ మేధ (ఏఐ) లాంటి నూతన సాంకేతికతల పైనే ఆధారపడి ఉందన్నారు. హైదరాబాద్లో ఐటీని ప్రమోట్ చేసేందుకు సీఎం చంద్రబాబు హైటెక్ సిటీ నిర్మించారు. ప్రస్తుతం డీప్ టెక్నాలజీతో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు. అభివృద్ధి పట్ల చంద్రబాబుకు ఉన్న విజన్ అనతికాలంలోనే రాష్ట్రాన్ని ప్రగతిపథంలో దూసుకుపోయేలా చేస్తుందన్నారు. నిత్యం ప్రజల కోసం, భావితరాల కోసం ఓ యోధుడిలా పని చేయడం చంద్రబాబు విధానం. అయిదేళ్ల పదవి కాలంలో ఏమి చేస్తాంలే అన్నట్టు అప్పటి ముఖ్యమంత్రి విధానాలు ఉండేవి. కానీ చంద్రబాబు మాత్రం 20 ఏళ్ల కాలానికి దర్శనికత చూపారు. 1998లో విజన్ 2020 అంటే అప్పటి ప్రతిపక్ష నాయకులు హేళన చేశారు. కానీ దాని ఫలితాలు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలూ అనుభవిస్తున్నారు. దేశంలో విజన్ కార్యక్రమాలకు నాంది పలికింది చంద్రబాబు. గత అయిదేళ్లపాటు వైసీపీ అరాచకాలతో, అక్రమాలతో రాష్ట్రాన్ని నాశనం చేస్తే, గాడి తప్పిన రాష్ట్రానికి ఊపిరి పోయడానికి సీఎం చంద్రబాబు విజన్ -2047ని తీసుకొచ్చారు అని గుర్తు చేశారు. అబ్దుల్ కలాం 2002 నుంచి 2007 వరకు దేశానికి 11వ రాష్ట్రపతిగా ఉన్నారు. తన పదవీకాలంలో ఆయన విద్యార్థులు, యువతపై తనకున్న ప్రేమ, ఆప్యాయతలను వివిధ కార్యక్రమాల్లో వ్యక్తం చేశారు. కలాం అందించిన స్ఫూర్తిదాయకమైన మాటలు ఇప్పటికీ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. థామస్ ఆల్వా ఎడిసన్ చెప్పిన ప్రకారం ఆయనకు విజయం సాధించాలన్నా బలమైన కోరిక మాత్రమే కాదు, కష్టపడే తత్వం కూడా ఉంది. అందుకే ఆయన చివరకు విజయం సాధించి బల్బును కనిపెట్టాడు. మన ఇంటిలో ఇప్పుడు చీకట్లో వెలుగులు విరజిమ్ముతున్నాయంటే ఆయనే కారణం. అదే విధంగా పోటీలలో గెలుపోటములు సహజమని వైఫల్యమే జీవితానికి కావలసిన పాఠాలను నేర్పిస్తుందని, గొప్ప విజయాలకు బాట వేసేది కూడా వైఫల్యాలే అని, విఫలం చెందిన వ్యక్తికే విజయం ఎంత గొప్పదో, దాన్ని సాధించడం ఎంత కష్టమో అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని చేసిన పనులే చెబుతామని స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ కళాశాలకు రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని, శంకుస్థాపన చేస్తామని స్పష్టం చేశారు. కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ముందుకొచ్చిన దాతలకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్కు అంతరాయం

రేపల్లె డిసెంబర్ 20 జనం రిపోర్టర్: పట్టణంలో విద్యుత్ మరమ్మత్తులు నిమిత్తం శనివారం అనగా 21 వ తేదీన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరమ్మత్తుల కోసము విద్యుత్ సరఫరా నిలిపివేయబడుచున్నది. (ఇసుకపల్లి మసీదు సెంటర్ నుండి నిజాంపట్నం రోడ్డు వైపు చివరిదాకా.) కావున వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా కోరుచున్నాము. ఏ ఈ.ఏ శివనాగిరెడ్డి తెలియజేశారు.

## భూ సమస్యలను రెవిన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించబడును



నార్పల /డిసెంబర్ 20(జనం రిపోర్టర్): మండల కేంద్రంలో గల గూగూడు గ్రామంలోని గ్రామ సచివాలయం నందు మండల తహసిల్దార్ కే అరుణ కుమారి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ రెవెన్యూ సదస్సుకు మొత్తం ఎనిమిది గ్రామాల రైతుల తరలి రావడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పరిష్కారం కాని భూ సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా సత్వరమే పరిష్కరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించిన గొప్ప అవకాశమని, ప్రతి ఒక్క రైతు ఈ రెవెన్యూ సదస్సులని వినియోగించుకోవాలని రైతులను కోరారు. సాధారణంగా ఏ భూ సమస్యనైనా పరిష్కరించుకోవాలంటే ఎంతో సమయం పడుతుందని కానీ రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్లో ఎక్కని భూమి వివరాలను, ఆక్రమణలకు గురైన భూ సమస్యలను పరిష్కరించడానికి, భూ రిజిస్ట్రేషన్ ల గురించి తెలుసుకోవడానికి ఈ రెవిన్యూ సదస్సులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. తహసిల్దార్ అరుణకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక రైతు రెవెన్యూ సదస్సుల ద్వారా తమ భూమి కి సంబంధించిన ఏ సమస్యనైనా పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం గ్రామాల రైతులు తమ భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసమూర్తి, ఆర్ ఐ జ్యోతి రాణి, మండల సర్వేయర్ బ్రహ్మయ్య, కుళ్లాయి స్వామి ఆలయ ఈవో శోభారాణి, గ్రామ సచివాలయాల సిబ్బంది, గ్రామాల సర్పంచులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగనీయకుండా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

## వాహనల తనిఖీలు నిర్వహించిన సీఐ వైవి ఎల్ నాయుడు



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ/డిసెంబర్ 20(జనం రిపోర్టర్): తనిఖీలలో భాగంగా లైసెన్స్ మరియు హెల్మెట్ లేకుండా పెండింగ్ చలానా ఉన్న ద్విచక్ర వాహనాలను నిలుపుదల చేసి జరిమానా విధించిన సీఐ.భారీగా పట్టుబడిన ద్విచక్ర వాహనాల,పెండింగ్ చలానాలను దగ్గరుండి కట్టించి చర్యలు తీసుకున్న సీఐ వై వి ఎల్ నాయుడు. లైసెన్సు లేకుండా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని సీఐ హెచ్చరించారు.



ఈ సందర్భంగా సిఐ వై వి ఎల్ నాయుడు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని హెల్మెట్ ధరించాలని సరైన పత్రాలు లేని హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించామని పెండింగ్ చలానాలు ఉంటే వెంటనే కట్టేలా చర్యలు తీసుకున్నమని అన్నారు.ఈ తనిఖీలలో ఎస్సై అభిమన్యు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర లో భాగంగానే అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలు నిదర్శనం

### అంబేద్కర్ ను అవమానించిన బిజెపి పార్టీ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### దళిత ఉద్యమ నేత ముత్యపాగ శ్రీశైలం మాదిగ.



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్: డిసెంబర్ 20: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్పై కేంద్ర హోంమంత్రి అమిత్షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని దళిత ఉద్యమకారుడు ముత్యపాగ శ్రీశైలం మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని, ఏడు జన్మలకు పుణ్యం వస్తుందని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం తన అహంకారానికి నిదర్శనము అన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలో భాగంగానే లుచ్చా ఈ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు,ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు మీకు లేదని, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నారని తెలిపారు. ఆ మహానుభావులు పెట్టిన బిక్షాన్ని మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం సబాబు కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో దళితుల సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## పొన్నూరులో మెగా రక్తదాన శిబిరం




పొన్నూరు డిసెంబర్ 20. జనం రిపోర్టర్: పొన్నూరు రోటరీ క్లబ్ మరియు రెడ్ క్రాస్ పొన్నూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 31 వ వార్డు అర్బన్ హెల్త్ సెంటర్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. రక్త దాన శిబిరాన్ని స్థానిక తహసీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ప్రారంభించారు. మునిసిపాలిటీ సిబ్బంది 40 మంది, పట్టణ పౌరులు మొత్తం 50 మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం ఇచ్చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదన్నారు. రక్తదానం చేయడం ద్వారా ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలను రక్షించవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శిఎన్. బాలకృష్ణ, రెడ్ క్రాస్ చైర్మన్ వివి గుప్తా ట్రెజరీ ఆంజనేయులు, రోటరీ క్లబ్ సభ్యులు, రెడ్ క్రాస్ సభ్యులు వైద్య సిబ్బంది డాక్టర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ లో డ్వాక్రా సంఘాల మాదిరి పురుష సంఘాలు

రేపల్లె డిసెంబర్ 20 జనం రిపోర్టర్ : ఏపీలో డ్వాక్రా సంఘాల మాదిరిగా పురుషుల గ్రూపులు.. రుణ సాయం చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని టిడిపి నాయకులు తెలియ జేశారు శుక్రవారం నాయకులు మాట్లాడుతూ ఏపీలో డ్వాక్రా సంఘాల మాదిరిగా పురుషుల గ్రూపులు.. రుణ సాయం చేయడానికి ప్రభుత్వం నిర్ణయంచారన్నారు పేదలకు సాయం చేయడానికి ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం డ్వాక్రా సంఘాల మాదిరిగా పురుషుల గ్రూపుల ఏర్పాటు వారితో పొదుపు కట్టించి బ్యాంకుల నుంచి రుణాలు పొందేలా సర్కార్ చర్యలుతొలివిడతగా అనకాపల్లిలో 28 గ్రూపులు ఏర్పాటు చేయాలనేది లక్ష్యంఇప్పటికే 20 గ్రూపుల ఏర్పాటుబ్యాంకుల నుంచి రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న పేదలకు సాయం చేయడానికి ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. డ్వాక్రా సంఘాల మాదిరిగానే పురుషుల గ్రూపులను ఏర్పాటు చేయిస్తోంది. తద్వారా వారితో పొదుపు కట్టించి బ్యాంకుల నుంచి రుణాలు పొందేలా సర్కార్ చర్యలు చేపడుతోంది. ఇక తొలివిడతగా అనకాపల్లిలో 28 గ్రూపులు ఏర్పాటు చేయాలనేది టార్గెట్ కాగా ఇప్పటికే 20 గ్రూపులు ఏర్పాటు అయినట్లు తెలుస్తోంది.

డ్వాక్రా సంఘాల మాదిరిగా కామన్ ఇంట్రస్ట్ గ్రూపులు (సీఐజీ)

టీడీపీ హయాంలో పది మంది మహిళా సభ్యులతో ఒక్కో డ్వాక్రా సంఘాన్ని ఏర్పాటు చేసి, వారితో పొదుపు చేయించారు. దీని ఆధారంగా బ్యాంకుల నుంచి రుణం తీసుకుని సక్రమంగా చెల్లించిన వారికి రుణం పెంచుకుంటూ వచ్చారు. ఇప్పుడు ఇదే తరహాలో ఐదుగురు సభ్యులతో కామన్ ఇంట్రస్ట్ గ్రూపు (సీఐజీ) ఏర్పాటు చేస్తున్నారు. వాచ్మెన్లు, ప్రైవేట్గా పనిచేస్తున్నవారు, రిక్షాకార్మికులు, జొమాటో, స్విగ్గీ డెలివరీ బాయ్స్, భవన నిర్మాణ కార్మికులు ఇలా ఎవరైనా 18 నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న పురుషులు సీఐజీలో చేరొచ్చు. అనకాపల్లి జీవీఎంసీ జోనల్ ఆఫీస్లోని యూసీడీ కార్యాలయంలో ఆధార్, తెల్ల రేషన్ కార్డులు జతచేసిన దరఖాస్తులు అందిస్తే వారు గ్రూపును ఏర్పాటు చేస్తారు. సీఐజీ గ్రూపులకు తొలివిడతలో రూ. 75వేల నుంచి రూ. లక్ష వరకు రుణం అందించేలా చర్యలు తీసుకుంటోంది. 20 సీఐజీ గ్రూపుల ఏర్పాటుఇప్పటికే అనకాపల్లిలో 20 సీఐజీ గ్రూపులు ఏర్పాటు అయినట్లు యూసీడీ పీడీ వై. సంతోష్ కుమార్ తెలిపారు. ఐదుగురు సభ్యులు వస్తే ఎన్ని గ్రూపులైనా పెట్టడానికి రెడీగా ఉన్నామని పేర్కొన్నారు. గ్రూపులుగా ఏర్పడితే తక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చని అన్నారు. వాటిని సక్రమంగా చెల్లిస్తే డ్వాక్రా సంఘాల మాదిరిగానే బ్యాంకులు రుణ పరిమితిని పెంచుతాయని తెలిపారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఎన్నికల అవగాహన...

### ఓటింగ్ ద్వారా అధ్యక్షుల ఎంపిక.




జనంవిలేఖరి, వెల్గటూర్, జగిత్యాల జిల్లా డిసెంబర్ 20: జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం విద్యా ర్థులకు ఎలక్షన్ నిర్వహించి విద్యార్థిని విద్యార్థుల నుండి ఒక్కొక్కరిని అధ్యక్షులుగాఎన్ను కొన్నట్లు పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ తెలిపారు. ప్రజా స్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఆయుధం లాంటిదని, పారదర్శక పాలన, మంచినాయ కులను ఎన్నుకోవాలన్న ఓటుతో నేసాధ్యమని,విద్యార్థుల్లోనాయ కత్వ పటిమను పెంచడానికి ఈ ఎన్నికలు నిర్వహించడం జరిగిం దని సతీష్ తెలిపారు. విద్యతో పాటువిద్యార్థులకుప్రజాస్వామ్య పద్దతిలో జరిగే ఎన్నికల కార్యక్ర మం గురించి అవగాహన కల్పిం చేందుకు ఈ కార్యక్రమం చేపట్టి నట్లు తెలిపారు.ఎన్నికల అధికా రులుగా మమత, సాహితి లు పర్యవేక్షకులుగా జ్యోతి తో ఉపాధ్యాయులు మల్లీశ్వరి, సమత పోటీలో పాల్గొన్న






విద్యార్థులను ఉత్తేజపరిచారు. అధ్యక్షులుగా శ్వాధ్విక్, అధ్య క్షురాలుగా సహస్ర ఎన్నికయ్యా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. శహిదొద్దిన్,ఉపాధ్యాయులు రాజేష్, శ్రావణి, అంజలి,కార్తీక, శిరీష, నవ్య, అనూష, మంజు భార్గవి, శ్రీలేఖ, స్వప్న, సువర్ణ, వనజ,రజిత, ఆండాల్ తదితరు లు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల దేవుడు అంబేద్కర్




బాపట్ల /డిసెంబర్ 20(జనం రిపోర్టర్): ఇటీవల పార్లమెంట్ లో మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు గురించి అభ్యంతరకర రీతిలో సంబోధించడం గురించి సమాజవాది పార్టీ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా శుక్రవారం నాడు బాపట్లలోని జమ్ములపాలెం రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం జరిపినది ఈ కార్యక్రమము నిర్వహించిన మేధ శ్రీనివాసరావు, సమాజవాది పార్టీ నాయకులు అంబేద్కర్ అభిమానులు సానుభూతి పరుల సమక్షంలో, సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు తొలుత అంబేద్కర్ గారి ఫోటోకు పూలమాలలు అలంకరించి అగరవత్తులు వెలిగించడం జరిగింది . తదుపరి మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారికి దేవునితో సమానం అని వివరించారు ఈరోజు బడుగు బలహీన వర్గాల వారు ఉన్నత చదువులు చదివి పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయటం జరుగుతుంది అంటే అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన రిజర్వేషన్ తదితర హక్కులు అని గుర్తు చేశారు అటువంటి అంబేద్కర్ ని దేవునితో సమానంగా కొలవడము ఏమాత్రం అతిశయోక్తి కాదు అని వివరించారు అంబేద్కర్ నాడు రాజ్యాంగ పరిషత్ కు ఎన్నిక కావడంలో మరియు భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా పదవిని చేపట్టుటలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీ లేదా అని ప్రశ్నించారు వీపీ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే బాబాసాహెబ్ అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ప్రకటించడం జరిగింది అని గుర్తు చేశారు నాటి భారతీయ జనసంఘ్,ఆర్ఎస్ఎస్ లు మొదటి నుంచి భారత రాజ్యాంగం ప్రసాదించిన లౌకికవాదం సామ్యవాదం మొదలైన సూత్రాలకు వ్యతిరేకం అమిత్ షా తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో దేశవ్యాప్త ఆందోళనలకు సమాజవాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సారథ్యంలో చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ ప్రిన్సిపాల్ స్థానిక విలియం బూత్ జూనియర్ కాలేజి ,డాక్టర్ కాగిత వరప్రసాదరావు, ప్రిన్సిపాల్ బీపీఈడి కాలేజి, కాంగ్రె శరత్ కుమార్ మోర్ల చెన్న వెంకటేశ్వరరావు భోయి న సూరిబాబు కోమ్మనబోయిన వెంకట ఫణింద్ర కుమార్ బాపట్ల భాస్కరరావు మద్దిబోయిన తాతయ్య తదితరులు పాల్గొన్నారు

## మైనారిటీ సెల్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలుగా నసీరుని సాబేద్ ఎంపిక



రేపల్లె డిసెంబర్ 20 జనం రిపోర్టర్ : వైయస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశా రెస్ల ప్రకారం బాపట్ల జిల్లాలోని రేపల్లె నియోజకవర్గం రేపల్లె పట్టణానికి చెందిన నసీరున్నిసా బేగ్ గారిని బాపట్ల జిల్లా మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షురాలిగా నియమించడం జరిగింది, ఈ సందర్భంగా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ గారికి మరియు వారి సతీమణి డా" కేశవతి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఒక కార్యకర్తకి ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా గౌరవించేలా చేసారని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసేలా అన్ని విధాలుగా డాక్టర్ గణేష్ గారికి సహాయ సహకారాలు అందిస్తానని ఆనందం వ్యక్తం చేశారు లిఈ సందర్భంలో డాక్టర్ ఈవూరు గణేష్ గారు బాపట్ల జిల్లా మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షురాలిగా నియమితులైన నసీరున్నిసా బేగ్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు

## నేడు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

రేపల్లె డిసెంబర్ 20 జనం రిపోర్టర్: మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ హాల్లో నిర్వహించటం జరుగుతుందని మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు పెనుమాల సుశీల తెలియజేశారు శుక్రవారం ఆ మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పూర్తిస్థాయి నివేదికతో హాజరుకావాలని ఆవి తెలియజేశారు

## గుంటూరు నగరపాలక సంస్థ సాధారణ సమీక్ష సమావేశం లో గందరగోళం....



గుంటూరు(జనం రిపోర్టర్ ): గుంటూరు నగరపాలక సంస్థ సమీక్షా సమావేశంలో టీడీపి, జనసేన కార్పొరేటర్లు కు మాట్లాడే అవకాశం మేయర్ ఇవ్వడం లేదంటూ మేయర్ పోడియం ముందు భైఠాయించి కార్పొరేటర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు.కోర్పొరేటర్లు మేయర్ పోడియం వద్ద నిరసన చేపట్టిన సందర్భంలో పలువురు ఎమ్మెల్యేలు పలువురు కార్పొరేటర్ లను సముదాయించి నచ్చ చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిపాడు ఎమ్మెల్యేబూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ నగరపాలక సంస్థ అధికారులు పనితీరు సంతృప్తికరంగా లేదని సమావేశంలో ఆరోపించారు. జిఎంసి సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని వీటిపై విచారణ చేపట్టాలని ఆయన సమావేశంలో మేయర్ ను డిమాండ్ చేశారు.జిఎంసి అధికారులు వికేంద్రీకరణ ద్వారా సచివాలయ సిబ్బంది ద్వారా కార్యక్రమాలు చేపట్టాలని రెండు నెలల్లో గోరంట్ల రిజర్వాయర్ ద్వారా రెడ్డిపాలెం, నగరాలు తదితర ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అడిగిన ప్రశ్నలకు అధికారులు జవాబు ఇస్తూ అమృత్ 2 ద్వారా సమగ్రంగా తాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వివరించారు.



## నార్పల టిడిపి కార్యాలయంలో సభ్యత్వ నమోదు



నార్పల /డిసెంబర్ 20(జనం రిపోర్టర్): టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) తెలిపారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో శనివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆకుల బాబు సారథ్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే యువజన, మహిళ, రైతు సాధికారత సాధ్యమని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం పారిశ్రామికంగా ముందడుగు వేస్తోందని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని, కూటమి లక్ష్యాలు ప్రతి ఇంటికి తెలపాలని అన్నారు. కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సాలెహా, ప్రదీప్ ఆచారి, వల్లం పవన్, మల్లారెడ్డి, దిలీప్, వినోదం లోకేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రం మరిన్ని రోజులు కొనసాగించాలి



నార్పల /డిసెంబర్ 20(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో రెండవ రోజు కూడా ఆధార్ కేంద్రం నిర్వహించారు. ఆధార్ కార్డు లోని తప్పులను సరి చేసుకోవడానికి ప్రజలు ఎక్కువగా హాజరయ్యారు. చిన్నారుల తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఆధార్ నమోదు కోసం వచ్చారు. రెండవ రోజు కూడా ఆధార్ కేంద్రంలో రద్దీ కొనసాగింది. ప్రజల అవసరాల దృష్ట్యా అధికారులు ఇక్కడి ఆధార్ కేంద్రాన్ని మరో వారం రోజులు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబెడ్కర్ గౌరవాన్ని తగ్గించాలనుకోవడం అజ్ఞానం..

కేంద్ర మంత్రి అమిద్ షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి.

అంబెడ్కర్ గారి కాళ్ళు మొక్కి బహిరంగ క్షమాపణ చెప్పాలి.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాదళిత రత్న అవార్డు గ్రహీత బేగరి శివరాజ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 (జనం రిపోర్టర్): నవాబుపేట మండల కేంద్రంలో మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ పై చేసిన వాక్యాలను వెనక్కు తీసుకొని విషరత్తుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమీర్ చాట్ చేసిన వాక్యాలు దళితుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా రాజ్యాంగ విలువలను ఉల్లంఘించడమే అన్నారు. దళితుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా రాజ్యాంగ విలువలను ఉల్లంఘించడమే అన్నారు. దళితులు., అణగారిన ఉపయోగాలకు అంబేద్కర్ పై ఉన్న అపారమైన గౌరవాన్ని తగ్గించేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆనందం, బి శ్యామ్, నవాబుపేట అంబేద్కర్ ఆశయాలకు ముందడుగు వేసినటువంటి ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఉత్తమ ఉపాధ్యాయుడు అయినటువంటి అంబేద్కర్ వారసుడు మాణిక్యం,పద్మారావు, శాంతి కుమార్, ఏసుదాసు,మాల అశోక్, వికారాబాద్ వికలాంగుల జిల్లాఅధ్యక్షుడు పోతురాజు సుధీర్, కావలి నరసింహులు, సిఆర్పిఎఫ్ నర్సింలు, గాలయ్య,లక్ష్మణ్,రత్నం, పాండు, బేగరి రవి, చుట్టాకుల రవి, శ్రీనివాస్,బిజెపి పార్టీకి దేశభక్తి , అంబెద్కర్ మీద గౌరవం ఉంటే అమిద్ షా ని పదవి నుంచి భర్తరఫ్ చేయాలి అమిత్ షా క్షమాపణ చెప్పేవరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తాము ఈ కార్యక్రమములో కడుమూరు రాజు వసంత్ కుమార్ రామన్న మాదిగ అడ్వకేట్ ఆనందం యెబ్బనూరు అంజయ్య. పరిగి రాములు,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షా మంత్రి పదవి నుండి తప్పుకోవాలి

డిమాండ్ చేసిన దళిత, ప్రజాసంఘాల నాయకులు



(కనిగిరి డిసెంబర్ 20 జనంరిపోర్టర్ ): కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని శుక్రవారం కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అమిత్ షా కేంద్ర మంత్రి పదవిలో పనిచేస్తూ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదేపదే అంటారు దానికి బదులుగా దేవుడా దేవుడా అని ఒకసారి అనండి మీకు పుణ్యం ప్రాప్తిచ్చి స్వర్గానికి వెళ్తారు అన్ని పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. ఒక కేంద్ర మంత్రిగా ఉండి రాజ్యాంగ పదవులు అనుభవిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ని అవహేళన చేయడం సిగ్గుమాలిన చర్యని వారు పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత గౌరవించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వారిని అవహేళన చేస్తే బహుజనులు చూస్తూ ఊరుకోరని అన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాలవరయ్య, మాల ఐక్యవేదిక నాయకులు కలవకూరి శాంతరాజు, వాల్మీకి సంఘం నాయకులు నర్సింహులు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి కొండ చిన్నయ్య, పలుకూరి భాస్కర్, దారా కొండయ్య, రిపోర్టర్ కుందుర్తి వెంకటేశ్వర్లు, దమ్ము శ్రీను, జొన్నలగడ్డ ధర్మేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అయిదు రోజులు మంచిర్యాల బస్ నిలయం లో శుభ్రపరచడం శిక్ష విధించిన న్యాయ్యస్థానం...



రామగుండం/డిసెంబర్ 20(జనం రిపోర్టర్): మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన, వాహన తనిఖీ లలో ఇటివల మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారిని 18-డిసెంబర్ -2024న.2వ అదనపు మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా, వారిలో నలుగురు మందు బాబులకు అయిదు రోజులు మంచిర్యాలబస్ నిలయం లో 5 రోజులు సంఘం సేవ లో భాగంగా శిక్ష ఇవ్వడం జరిగింది. గత కొద్దీ రోజులుగా పట్టుబడిన 22 మందిని న్యాయ్యస్థానం లో హాజరుపర్చగా, అందులో 14 మందికి ట్రాఫిక్ అసిస్టెంట్ విధులు అయిదు రోజులు చేయాల్సిందేగా, మిగిత ఎనిమిది మందికి 17500/- రూపాయలు జరిమానా విధించారు. కావునా వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, వాహనాలను నడపాల్సిందిగా సూచించనైనది.

# శాంతిభద్రత పరిరక్షణలో అలసత్వనికి అవకాశం ఇవ్వొద్దు.....

నేరాల నియంత్రణ కు మెరుగైన ప్రోయాక్టివ్ పోలీసింగ్ నిర్వహించాలి...


పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....






రామగుండం/డిసెంబర్ 20(జనం రిపోర్టర్): రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి , మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి ,ఎసిపి , సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో వార్షిక నేరా సమీక్షా ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా,వినియోగదారు ఇంటర్ఫేస్ కేసులు, గ్రేవ్ వినియోగదారు ఇంటర్ఫేస్ లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారం,ఎస్ సి /ఎస్ టి వినియోగదారు ఇంటర్ఫేస్ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, లైంగిక నేరాల పిల్లల రక్షణ చట్టం కేసుల పరిష్కారం, నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాలు యాక్ట్ కేసుల,నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాలు యాక్ట్ కేసుల,జాతీయ మానవ హక్కుల కమిషన్, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్, మహిళా కమిషన్కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్, నాన్ బెయిలబుల్ వారెంట్ సమాచారం, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, లా అండ్ ఆర్డర్ ఇష్యూ తదితర అంశాలపై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ వార్షిక నేరా సమీక్షా నిర్వహించడం జరిగింది.

ప్రతి కేసులలలో డి సి పి, ఎసిపి , సిఐ ల స్థాయిలో రివ్యూ చేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి, సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. సమన్స్,నాన్ బెయిలబుల్ వారంట్స్ ఎగ్జిక్యూటివ్ చేయాలని, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని ప్రోయాక్టివ్ పోలీసింగ్ పై అధికారులు సిబ్బంది దృష్టిసారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది ప్రజలతో మంచి సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని సిపి అధికారులకు సూచించారు. మహిళలు చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు అవలంబించాలన్నారు. నేరాలు జరుగుతున్న తీరు, ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాన్ని గుర్తించి తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు.నూతన సంవత్సరం న ం ద ి అధి కా ర ు ల ు చేస్తున్న విధుల పర్ఫామెన్స్ ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వడం జతరుగుతుంది అని తెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే రౌడీలు, అసాంఘిక శక్తులు, మావోయిస్టులపై దృష్టి కేంద్రీకరించాలి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ 24%ఇ%7 నిర్వహిస్తు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకుంటూ నిరంతరం గస్తీ నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలి. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలి రికవరీ శాతాన్ని పెంచాలి, డయాల్ 100 కు వచ్చే ఫోన్లకు ప్రతిస్పందన సమయాన్ని మెరుగుపరుచుకునే విషయంలో దృష్టి సారించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి , ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని,ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ ను పెంచాలి, ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి. రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్యను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రహదారి భద్రతను మరింత మెరుగుపరిచేందుకు ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి చర్యలు చేపట్టాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలి అని సూచించారు. జి 2/ సిసిసి పిటిషన్లు పెండింగ్ లేకుండా త్వరత గతికన పూర్తి చేయాలి.ప్రజావాణి, సి సి సి ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతికన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి, దానికి సంబందించిన రిప్లై లను పంపించాలి,ఎవరైనా తప్పి పోయినట్లు ఫిర్యాదు అందినచో ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి తప్పి పోయిన వ్యక్తి యొక్క వివరాలతో కూడిన ఫోటో అన్ని పోలీస్ స్టేషన్ల కు పంపించి, సంబంధిత వెబ్ సైట్ లో పొందు పరచాలని ఆదేశించారు. అదే విధంగా అసహజ మరణాలు దర్యాప్తు చేయునపుడు మృతుని మరణానికి గల కారణాలను లోతుగా పరిశోధించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తగు విధంగా పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి వారిపై నజరు పెట్టాలని, కేసులు నమోదు చేయాలని ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని సిపి అధికారులకు ఆదేశించారు.భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పాందర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పెద్దపల్లి డిసిపి చేతన , అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, ఇంటిలిజెన్స్ ఎఐ తసాస్ మాలిక్ , ఏ ఓ శ్రీనివాస్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు చంద్రశేఖర్ గౌడ్, కృష్ణ శ్రీనివాస్, శ్రీధర్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,ఆర్ఐ లు వామన మూర్తి, శ్రీనివాస్, సంపత్, మల్లేశం, సూపరింటెండెంట్ మనోజ్ కుమార్, సిసి హరీష్,తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ స్ఫూర్తితో మను స్మృతి ని దహనం చేయండి.



పొన్నూరు డిసెంబర్ 20. జనం రిపోర్టర్: డిసెంబర్ 25న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఎదుట మనుస్మృతి ని దహనం చేసి ఆయన కలలుకన్న సమసమాజ స్థాపనకు అడుగులు వేద్దామని కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె కృష్ణ పిలుపు నిచ్చారు.మనుస్మృతి దహన కార్యక్రమంలో దళిత పీడిత కులాల, ముస్లిం, క్రైస్తవ మత మైనారిటీ ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని మానవహక్కుల వేదిక కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల సాక్షిగా అమిత్ షా బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడటం అతని అగ్రకుల దురహంకార ప్రవర్తనకు పరాకాష్ట అన్నారు.నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ పునాదులపై నిర్మితమైన హిందూ మతాన్ని ధ్వంసం చేసి దళిత పీడిత కులాల ప్రజలకు స్వేచ్ఛా, సమానత్వం,సౌభ్రాతృత్వం పొందే విధంగా రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ ను అవమానించడం అంటే ఈ దేశ ప్రజలను అవమానించడమేనని మండిపడ్డారు.సంఘపరివార్ (కార్పొరేట్)ముద్దు బిడ్డ అమిత్ షా ను పదవినుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ తుమాటి రాజారావు రాష్ట్ర కోశాధికారి (పౌరహక్కుల సంఘం) జి ఎస్ రాయల్ జిల్లా కార్యదర్శి (మానవ హక్కుల వేదిక) టి శ్రీనివాస్ (కె ఎన్ పి ఎస్) బి వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు (గుడిసె వాసుల సంఘం) పాల్గొన్నారు.

## జలదిగ్బంధనంలో నివాస గృహాలు

పరిశీలించిన శాసనసభ్యులు ఆకేపాటి

శాశ్వత పరిష్కారానికి కృషి



నందలూరు/డిసెంబర్ 20(జనం రిపోర్టర్): మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీలోని ఆర్ అండ్ బి బంగ్లా వెనుక ఉన్న కొన్ని వీధులలోనీ ఇల్లులన్నీ వరద నీరు మరియు చెయ్యేరు నది నుండి కన్యకా చెరువుకు నీరు వదలడంతో చెరువుకు నీరు వెళ్లే పంట కాలువలు ఆక్రమణకు గురి కావడంతో నీరు కాలువ పక్కన ఉన్న వీధులలో చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి శుక్రవారం ముంపుకు గురైన వీధులను పరిశీలించారు.కాలువ నీరు వల్ల నీటి మట్టం పెరిగిపోయినందున, ఆ వరద మరియు ఆ కాలవ నీటిలోనే నడుచుకుంటూ వారి యొక్క ఇళ్ల వద్దకు వెళ్లి, వారికి ధైర్యం చెప్పి,వెంటనే వారి యొక్క సమస్యల పై తగు వివరాలను తెలుసుకొని, ఆ యొక్క సమస్యలను రాజంపేట సబ్ కలెక్టర్ దృష్టికి మరియు నందలూరు ఎమ్మార్వో దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి త్వరితగతిన ప్రజలు ఎదుర్కొంటున్న ఈ యొక్క సమస్యను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని నందలూరు తహసిల్దార్ కు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందలూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరిగెల సామిత్రీ చంద్రనాథ్, గొబ్బిళ్ళ త్రినాథ్, గుండు మల్లికార్జున్ రెడ్డి, నడివీధి సుధాకర్, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, హస్తవరం సుబ్బరామిరెడ్డి, కన్యకా చెరువు నీటి సంఘం చైర్మన్ బూశెట్టి వెంకటసుబ్బయ్య, హరిబాబు,అజీజ్, సుభాన్, నవాబ్, కరిముల్లా, ఆన్సర్ భాష, ఉప సర్పంచ్ ఇబ్బు, మహబూబ్ బాషా, ముమ్మడిశెట్టి సుధాకర్, పుత్తా శంకర్,బూసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆకేపాటి రమేష్ రెడ్డి, విజేయుడు, శర్మ, శంకరా మేస్త్రి,ఏలుమలై, పనతల గంగయ్య, ఆనాల మధు యాదవ్, ఎముక దుర్గయ్య, దియ్యాల రాము, తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## కనిగిరి డీఎస్పీగా భాధ్యతలు చేపట్టిన మహేశ్వరరావు




(కనిగిరి డిసెంబర్ 20 జనంరి పోర్టర్ ): కనిగిరి డిఎస్పీగా మహేశ్వరరావు శుక్రవారం పదివిభాధ్యతలు చేపట్టారు. ఆయనను పామూరు సిఐ భీమా నాయక్,కనిగిరి సిఐ షేక్ ఖాజావలి, కనిగిరి ఎస్ఐ టి. శ్రీరామ్, హనుమంతునిపాడు ఎస్ఐ కె. మాధవరావు ఇతర పోలీస్ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు

## మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా

నార్పల/డిసెంబర్ 20(జనం రిపోర్టర్): నేడు అనగా ,21.12.2024 ఉదయం 09:30 గం.లకు బుక్కరాయసముద్రం చెరువు కట్ట దగ్గర ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుంది అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 10.30 గం.లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ధన్యవాదాలతో మీ ఆలూరు సాంబశివా రెడ్డి.

## సుద్దపల్లి నాగరాజు పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు అన్నదానం






గుంటూరు జిల్లా, డిసెంబర్ 20 జనంరి పోర్టర్ ): తెనాలి తెలుగుదేశం పార్టీ నేత, మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సుద్ధపల్లి నాగరాజు పుట్టినరోజు సందర్భంగా కార్తీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కఠివరం కలవకట్ట వెంబడి నివసిస్తున్న చిన్న పిల్లలకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ నండూరి కార్తీక్ మాట్లాడుతూ సేవా రత్న, పేదల మనిషి, సుద్దపల్లి నాగరాజు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం జరిగిందని, దేవుని ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని, రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి చేరాలని కోరుకుంటున్నామని, కార్తీక్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చెప్పడతామని తెలిపారు..

# తీవ్ర అల్పపీడనం - భారీ వర్షాలు



అమరావతి : నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ప్రస్తుతం ఇది ఉత్తర దిశగా ప్రయాణిస్తోంది. తీవ్ర అల్పపీడనం వల్ల మరో 48 గంటల్లో వర్షాలు కురుస్తాయని, గంటకు 35-45 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర, దక్షిణ కోస్తాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్ష సూచనలు ఉన్నాయని తెలిపింది. మూడు రోజులపాటు కోస్తాంధ్రలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం కాకినాడ, విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని విశాఖ వాతావరణశాఖ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలోని అన్ని పోర్టులతో పాటు.. దక్షిణ కోస్తాలోని మచిలీపట్నం పోర్టుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికలను విశాఖ తుఫాన్ కేంద్రం జారీ చేసింది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తున్నాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉందని చెప్పారు.

# జేపీసీలో వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి



ఢిల్లీ : జమిలి బిల్లుల కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)లో వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డికి చోటు దక్కింది. జమిలి బిల్లుల కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఏర్పాటు చేశారు. ఈ జేపీసీ కమిటీలో రాజ్యసభ నుంచి 12మందికి చోటు కల్పించింది. ఆ 12మందిలో వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డిని జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఉత్తర్వులు జారీ చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు(జమిలి ఎన్నిక బిల్లును)ను లోక్‌సభ శుక్రవారం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపింది. ఇప్పటికే మంగళవారం దిగువ సభలో కేంద్రం ఈ బిల్లును ప్రవేశ పెట్టగా.. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉందని విపక్షాలు ఆరోపించాయి. సంయుక్త పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) పంపాలని డిమాండ్ చేయడంతో లోక్‌సభ జేపీసీకి పంపింది. మరోవైపు లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది.. మొత్తం 31 మందితో కూడిన జేపీసీ జాబితాను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. పీపీ చౌధరిని ఈ కమిటీకి చైర్మన్‌గా నియమించారు. కమిటీలో అనురాగ్ ఠాకూర్, అనిల్ బలూనీ, సంబిత్ పాత్రా, శ్రీకాంత్ ఏక్‌నాథ్‌షిండే, సుప్రియా సూలే, ప్రియాంక గాంధీ, మనీష్ తివారీ, సెల్వ గణపతి తదితరులకు చోటు దక్కింది. తెలుగు రాష్ట్రాల నుంచి వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి (రాజ్యసభ నుంచి), బాలశౌరి(జనసేన), హరీష్ బాలయోగి(టీడీపీ), సీఎం రమేష్(రాజ్యసభ నుంచి)లకు జేపీసీలకు అవకాశం ఇచ్చారు.

# అంబేద్కర్ వల్లే మోదీ, అమిత్ షాకు పదవులు: జగ్గారెడ్డి




హైదరాబాద్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇదే సమయంలో అంబేద్కర్ రాజ్యాంగం వేరు.. భగవంతుడు వేరు అన్న విషయం అమిత్ షా గుర్తించాలి అంటూ కామెంట్స్ చేశారు. తాజాగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించిన విధానంపై రాహుల్ గాంధీ గళం విప్పారు. పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్‌ను అవమానించేలా అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొనే వరకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు. చట్టాలు, న్యాయాలు అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఉన్నాయి. బీసీలుగా చెప్పుకొనే మోదీ, అమిత్ షా కూడా అంబేద్కర్ రాజ్యాంగం వల్లే పదవులు పొందారు. అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. దేశ ప్రజల భావాలు దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు. రాహుల్ గాంధీ బాధ్యత.. గాంధీ, నెహ్రూ అడుగుజాడల్లో నడవటం. అంబేద్కర్ రాజ్యాంగం వేరు భగవంతుడు వేరు అనే విషయం అమిత్ షా గుర్తించాలి. అమిత్ షా, రాహుల్ గాంధీకి తేడా.. రాహుల్ గాంధీ దేవుని మొక్కుతాడు కానీ పబ్లిసిటీ చేయరు. బీజేపీ నేతలు కూడా దేవుడ్ని మొక్కుతారు కానీ, పబ్లిసిటీ చేసుకుంటారు. దేవుడు అనేది నమ్మకం ధైర్యం.. భగవంతుడు అనేది వ్యక్తిగత విషయం. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ పిలుపునకు సిద్ధంగా ఉంటారు' అని కామెంట్స్ చేశారు.

# పాకిస్తాన్‌కు షాకిచ్చిన అమెరికా..



వాషింగ్టన్: దాయాది దేశం పాకిస్తాన్‌కు అగ్ర రాజ్యం అమెరికా బిగ్ షాకిచ్చింది. పాక్‌కు చెందిన నాలుగు మిస్సైల్స్ సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఈ క్రమంలో పాకిస్తాన్ క్షిపణులపై అమెరికా కీలక వ్యాఖ్యలు చేసింది. దీర్ఘశ్రేణి క్షిపణి టెక్నాలజీ మిస్సైల్స్ తయారుచేయడం తమకు సైతం అమెరికాకు కూడా ముప్పే అంటూ చెప్పుకొచ్చింది. దీర్ఘశ్రేణి క్షిపణి టెక్నాలజీ వ్యాప్తికి సహకరిస్తున్నాయంటూ పాక్‌కు చెందిన నాలుగు సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా ఆంక్షల విషయంపై అమెరికా డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ జోన్ ఫైనర్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాక్ దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేయడం అమెరికాతో సహా దక్షిణాసియా దేశాలకు పెద్ద ముప్పు. అందుకే ఆ దేశానికి చెందిన నాలుగు సంస్థలపై ఆంక్షలు విధించడం జరిగింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికా దళాలు వైదొలిగిన తర్వాత పాకిస్తాన్‌తో ఒకప్పటి సంబంధాలు లేవు అని చెప్పుకొచ్చారు. ఇక, దీర్ఘశ్రేణి క్షిపణి టెక్నాలజీకి సంబంధించి అమెరికా ఆంక్షలు విధించిన జాబితాలో పాక్ ప్రభుత్వరంగానికి చెందిన నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్ (ఎన్‌డీసీ) కూడా ఉండటం గమనార్హం. దీంతోపాటు అక్తర్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అఫిలియేట్స్ ఇంటర్నేషనల్, రాక్‌సైడ్ ఎంటర్‌ప్రైజెస్ కూడా జాబితాలో ఉన్నాయి. ఈ మూడు కంపెనీలు కరాచీ కేంద్రంగా పని చేస్తున్నాయి. మరోవైపు.. తమ సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించడంపై పాక్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఆంక్షలు కేవలం పక్షపాతంతో కూడుకున్నవే అని ఘాటు విమర్శలు చేసింది పాక్ ప్రభుత్వం. సైనికపరమైన అసమానతలను సృష్టిస్తే ప్రాంతీయంగా అస్థిరత తలెత్తుతుందని అధికారులు చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో భారత్‌పై పాక్ ఆరోపణలు చేసింది. బైడెన్ ప్రభుత్వం భారత్‌తో సన్నిహితంగా ఉన్న కారణంగానే ఇలాంటి నిర్ణయం తీసుకుందని కామెంట్స్ చేసింది.

## జాతీయస్థాయిలో ప్రఖ్యాత శిఖర్ పురస్కార అవార్డుకు

# చైతన్య ఏ /సి క్యాంపస్ ఎంపిక



జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, డిసెంబర్ 20 : దేశంలోనే ప్రఖ్యాత అడ్మిషన్స్ ఆరో సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి, ఎన్ఐటి సీట్ల సాధనలో ముందుండే ప్రఖ్యాత విద్యాసంస్థలకు ఇచ్చే ప్రైడ్ అవార్డుకు నందిగామ చైతన్య ఐఐటి అకాడమీ ఎంపికైంది. గురువారం విజయవాడలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కార్తీక్ అమరనేని మరియు శాంతి ప్రత్యూష కు యమ్. యల్. ఏ గద్దె రామ్మోహన్ చేతుల మీదుగా శిఖర్ పురస్కార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ వారు మాట్లాడుతూ నందిగామ లోనే కాకుండా రాష్ట్రస్థాయిలోనే ఎన్ఐటి ఐఐటి సీట్ల సాధనలో చైతన్య ఐఐటి అకాడమీ ముందువరుసలో ఉందని, ఎన్నో గణాంకాల ఆధారంగా చైతన్య ఐఐటి అకాడమీని ఈ అవార్డుకు ఎంపిక చేసామని తెలియజేశారు. అవార్డు గ్రహీత కార్తీక్ అమరనేని మాట్లాడుతూ గ్రామీణ స్థాయి అయిన నందిగామలో ఐఐటి,ఎన్ఐటి,నీట్ సీట్ల సాధన కొరకు ప్రారంభించబడిన చైతన్య ఐఐటి నీట్ అకాడమీ ఈ ప్రఖ్యాత అవార్డుని గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందని దీనికి ప్రధాన కారణం విద్యార్థుల తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న నమ్మకం వారి పూర్తి సహాయ సహకారాలే కారణమని అలాగే విద్యార్థుల కఠోర శ్రమ అధ్యాపక బృందం యొక్క సమిష్టి కృషి ఫలితమే ఈ అవార్డు అని అన్నారు. ఈ అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగిందని రాబోయే రోజుల్లో ఇంతకన్నా మెరుగైన ర్యాంకులు సాధించి మన విద్యార్థులను దేశంలోనే టాప్ పొజిషన్ లో నిలబెట్టడమే ప్రధాన లక్ష్యం అని, దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం మరింత కావాలని కోరారు.కార్పొరేట్ కళాశాలకు దీటుగా అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ గత తొమ్మిది సంవత్సరాలుగా దేశంలోనే ప్రతి ఎన్ఐటీల్లో నందిగామ చైతన్య విద్యార్థులు ఉండే విధంగా చేస్తూ వచ్చామని రాబోయే రోజుల్లో ప్రతి ఐఐటీలో నందిగామ చైతన్య విద్యార్థి ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నామని దీనికి విద్యార్థులు తల్లిదండ్రుల సహాయ సహకారాలు కోరుతున్నామని ఆయన అన్నారు. మట్టిలో మాణిక్యాల వెలికితీస్తూ గ్రామీణ విద్యార్థులను జాతీయస్థాయిలో నిలబెట్టడమే తమ ఆకాంక్ష, ఐఐటి, ఎన్ఐటీ సీట్ల సాధనే మా ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.







# ఓవైపు చలి మరోవైపు ఆకలి

## ఆహార లేమి, ఆకాశాన్నంటుతున్న ధరలు
## గంజి తాగి బతుకుతున్న పౌరులు
## పునరావాస శిబిరాల్లో విపరీతమైన చలి



శీతాకాలం.. అంటేనే భూమిమీద ఉత్తరార్ధ గోళానికి పండుగ వాతావరణం. ప్రపంచంలో మూడోవంతు జనాభా ఇప్పుడు హాలిడే సీజన్ కోసం సిద్ధమవుతోంది. ఉత్తరార్ధగోళ చలి ప్రభావాన్ని నేరుగా చవిచూస్తే గాజా స్ట్రిప్ మాత్రం వేడుకలకు దూరంగా ఆకలితో పోరాటం చేస్తోంది. చుట్టూ ఉన్న ప్రపంచమంతా పండుగకు సిద్ధమవుతుంటే క్షిపణుల మోతలు, బాంబుల దాడులతో ధ్వంసమైన గాజా నిరాశ, ఆకలితో మరణపు అంచున ఒంటరిగా నిలబడింది. ఉత్తరార్ధ గోళంలోకి వచ్చిన శీతాకాలం గాజాలో మరింత విషాదాన్ని తెచ్చిపెట్టింది. చల్లని వాతావరణం, వర్షం గాజాలో నిరాశ్రయులైన 20 లక్షల మంది పాలస్తీనియన్ల జీవితాలను దుర్భర పరిస్థితుల్లోకి నెట్టింది. ఇప్పటికే పలుమార్లు భారీ వర్షం కురిసింది. నిర్వాసితుల గుడారాలు వరదనీటిలో చిక్కుకుపోయాయి. కొన్ని కూలిపోయాయి. ఇది వేలాది నిరుపేద కుటుంబాలను మరింత కష్టాల్లోకి నెట్టింది. బాంబు దాడుల నుంచి తప్పించుకోవడానికి చాలా మంది ఇళ్ల నుంచి కేవలం కట్టుబట్టలతో బయటపడ్డారు. కొందరు శిథిలాల నుంచి బట్టలు తెచ్చుకున్నారు. కానీ అత్యధిక శాతం పాలస్తీనియన్లకు ఆ అవకాశం లేకుండాపోయింది. చలికాలం రావడంతో ఒంటిని వెచ్చగా ఉంచే సరైన దుస్తులులేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న పిల్లల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కనీసం చెప్పులు కూడా కొనుక్కోలేని దుస్థితి.

### ఆకాశాన్నంటుతున్న ధరలు

ప్రస్తుతం అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రస్తుతం ఒక కొత్త గుడారం 1,000 డాలర్ల వరకు ఉంటుంది. ఒక తాత్కాలిక షెల్టర్ వందల డాలర్లు ఖర్చవుతుంది. ఒక కొత్త దుప్పటి 100 డాలర్ల వరకు ఉంటుంది. బట్టల ధరలు మరింత పెరిగిపోయాయి. ఒక లైట్ పైజామా ధర ఇప్పుడు 95 డాలర్లు. ఒక కోటు వంద డాలర్లు. ఒక జత బూట్లు 75 డాలర్లు. చలి కాచుకోవడానికి సరిపడా ఇంధనం లేదు. ఇక 8 కిలోల గ్యాస్ ధర 72 డాలర్లకు చేరుకుంది. కలప ధర కొంచెం తక్కువ. కానీ పునరావాస శిబిరాల్లో ఉన్న ఎవరి దగ్గరా అంత డబ్బు లేదు. విపరీతమైన డిమాండ్‌ను తీర్చడానికి గాజా అంతటా సెకండ్ హ్యాండ్ దుస్తుల మార్కెట్లు వెలిశాయి. అక్కడా ధరలు ఎక్కువగానే ఉన్నాయి.

### ప్రబలుతున్న వ్యాధులు

వెచ్చగా ఉంచేందుకు బట్టలు, ఇంధనం లేకపోవడంతో శీతాకాలంలో జలుబు, ఫ్లూ, ఇతర వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇవి ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. పోషకాహార లోపంతో బలహీనపడిన శరణార్థుల శరీరాలు విపరీతమైన భయం, బాంబుల గాయాలతో అలసిపోయాయి. అందుకే సాధారణ జలుబును కూడా వాళ్లు తట్టుకోలేక ఊరకనే జబ్బు పడుతున్నారు. ప్రస్తుతం ఆసుపత్రులు కూడా అరకొరగా పనిచేస్తున్నాయి. బాంబు దాడిలో తీవ్రంగా గా యపడిన వారికి మాత్రమే వైద్యం అందుతోంది. ఔషధాలు, సిబ్బంది కొరతతో సాధారణ రోగాలకు వైద్యం అందించలేకపోతున్నాయి. పరిశుభ్రత దాదాపు అసాధ్యంగా మారడంతో వ్యాధులు వేగంగా ప్రబలుతున్నాయి. చలివాతారణంలో సరైన విద్యుత్, ఇతరత్రా వసతులు ఏక గుడారాల్లో నిర్వాసితులు సరిగా స్నానం చేయలేక తిప్పలు పడుతున్నారు. చివరకు చేతులు కూడా శుభ్రంగా కడుక్కోలేని దైన్యం వాళ్లది.

### అత్యంత విలాసం.. రొట్టె ముక్క

అక్టోబర్ నుంచి గాజాలోకి వచ్చే అంతర్జాతీయ మానవతా సహాయం కూడా చాలా తగ్గిపోయింది. గాజా స్ట్రిప్ మొత్తం వినాశకరమైన కరువును ఎదుర్కొంటోంది. డిమాండ్ పెరిగి సరకు రవాణా బాగా తగ్గిపోవడంతో ధరలు విపరీతంగా పైకి ఎగశాయి. ఒక బస్తా పిండి ధర ఇప్పుడు ఏకంగా 300 డాలర్లకు పైనే ఉంది. ఇతర ఆహార పదార్థాలు కూడా ప్రియమైపోయాయి. కూరగాయల ధరలు మండిపోతున్నాయి. వేట మాంసం, కోడి మాంసం కోరుకోవడం చాలా పెద్ద అత్యాశ కిందే లెక్క. ఒకప్పుడు కుటుంబాలకు జీవనాడి అయిన బేకరీలు ఇప్పుడు ముడి సరుకులు అందక మూతపడ్డాయి. ఒక రొట్టె దొరకడమే చాలా కష్టంగా మారింది. పిండి దొరికినా అది పురుగులమయం. ఒకవేళ పురుగులు లేకుంటే అప్పటికే అది ముక్కిపోయి ఉంటోంది. దీంతో ప్రజలు ఇప్పుడు తకాయా(ఛారిటీ సూప్ కిచెన్ల)పై ఆధారపడవలసి వస్తోంది. ఉదయం 11:00 గంటలకు ఇవి తెరిచే సమయానికి పంపిణీ కేంద్రాల ముందు జనం చాంతాడంత వరసల్లో క్యూ కడుతున్నారు. వేలాది మంది శరణార్థుల కుటుంబాలకు తమ పిల్లలను పోషించడానికి ఇవి తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు.

### భరించలేని మానసిక వేదన

ఆకలి శారీరక బాధే అయినా మానసిక వేదన అంతులేకుండా ఉంది. 2 లక్షలకు మందికి పైగా పిల్లలు పోషకాహార లేమితో బాధపడుతున్నారు. సరైన పౌష్టికాహారం లేక చిన్నారుల శరీరాలు ఎముకల గూడులాగా తయారయ్యాయి. వందలమంది చిన్నారులు సరైన తిండితిప్పలు లేక అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయారు. పిల్లలకు సరైన తిండికూడా పెట్టలేకపోతున్నామన్న బాధ తల్లిదండ్రులను విపరీతంగా వేధిస్తోంది. ఆకలితో చచ్చిపోతున్న పిల్లలను చూసి నిస్సహాయంగా కుమిలిపోతున్నారు. కన్నపిల్లలు కడతేరిపోతుంటే కన్నవారి కష్టాలకు హద్దుల్లేకుండా పోయిది. అత్యంత క్రూరమైన ఈ పరిస్థితులను దూరం నుంచి చూస్తున్న పశ్చిమదేశాలు నిశ్శబ్దంగా ఉండటం మరింత దారుణం. భూతలంపై నడిమధ్యలోనే ఉన్నా చలి, ఆకలితో పాలస్తీనా సమాజం ఒంటరిగా బిక్కుబిక్కుమంటూ మరణంకోసం ఎదురుచూస్తోంది.

# ట్రంప్ బెదిరింపు!





అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ మరోసారి మనదేశాన్ని బెదిరించాడు. తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బతీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ విలేకర్ల సమావేశంలో చెప్పాడు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు చైనాపై వాణిజ్యపోరును ప్రారంభించటమే కాదు, మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం(జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మనదేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు. వాటిని పరిష్కరించుకోవాలని కొద్ది నెలల క్రితం ఇరుదేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఆ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ట్రంప్ పూనుకున్నట్లు కనిపిస్తోంది.దప్రస్తుతం అమెరికా నుంచి మనం చేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో ఉన్నాం. దాన్ని పూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్యపోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్ మాటల అంతరార్థం.

పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటమనే పదం ఎంతో ముఖ్యం. వారు ఒక సైకిలు పంపితే మేము మరో సైకిలు పంపుతాం. వారు గనుక వంద లేదా రెండువందల శాతం పన్ను విధిస్తే మేమూ అదే చేస్తాం. చైనా, బ్రెజిల్, భారత్ వంటి దేశాలు అలా చేస్తున్నాయన్నాడు. వారు మార్చుకుంటే మంచిది లేకుంటే మేమూ అదే చేస్తాం అన్నాడు.ప్రపంచ వాణిజ్య సంస్థ సమాచారం ప్రకారం 2023లో రక్షణ చర్యల్లో భాగంగా తృణధాన్యాలపై 193శాతం, పాల ఉత్పత్తుల మీద 188, ఖనిజాలు,లోహాలపై 187, నూనెగింజలు, ఖాద్యతైలాలపై 164, పానీయాలు, పొగాకుపై 150, పండ్లు, కూరగాయల్కట 132, రసాయనాలపై 56, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53, చేపలు, వాటి ఉత్పత్తులపై 35శాతాల చొప్పున అమెరికా దిగుమతి పన్ను విధిస్తున్నది. దాని నిర్వాకం ఇలా ఉంటే ఇతర దేశాలపై ఎదురుదాడికి దిగుతున్నది. జో బైడెన్‌తో మన దేశం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై పన్ను తగ్గి ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయని ఆ రంగాల వారు ఆశిస్తుండగా ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందా? అన్న అనుమానం కలుగుతున్నది. అయితే మీ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో మాదీ అంతే అన్న లోకోక్తి తెలిసిందే. అమెరికా లేకపోతే పూట గడవదు అనే పరిస్థితి ఎవరికీ లేదు, అమెరికాతో సహా అన్ని దేశాలూ ఏదో ఒకదాని కోసం ఇతరుల మీద ఆధారపడాల్సినవే. జపాన్ సంస్థ నోమురా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు వెల్లడించిన నివేదికలో ట్రంప్ గెలిస్తే రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య విభేధాలను పక్కన పెడతాడని, చైనాపై ఆంక్షలను పెంచుతాడని, దాని స్థానంలో భారత్‌ను ముందుకు తెస్తాడని, అది ఎంతో ఉపయోగమని చెప్పింది. ఇక ట్రంప్ గతానికి వస్తే మన దేశం గురించి అన్న మాటలు ఇన్నిన్ని కాదు. అయినప్పటికీ 'అబ్‌కి బార్ ట్రంప్ సర్కార్' అంటూ ప్రధాని నరేంద్రమోడీ అమెరికా వెళ్లి మరీ అక్కడ ప్రచారం చేసి వచ్చారు.అయితే గత ఎన్నికల్లో ట్రంప్ మట్టికరిచాడు.మోడీ పరువు గంగలో కలిసింది. దిగుమతి పన్నులను భారత్ దుర్వినియోగపరుస్తున్నదన్నాడు ట్రంప్. ప్రపంచంలో ఎక్కువ మొత్తాలను విధిస్తున్న దిగుమతి పన్నుల చక్రవర్తి వంటి పదాలతో అవమానించాడు. అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌ను పక్కన పెట్టాలన్న బ్రిక్స్ దేశాలు వెనక్కు తగ్గి అలాంటిదేమీ లేదని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుంటే ప్రతికూల చర్యలు తప్పవని బెదిరించాడు. ఇటీవలి సంవత్సరాలలో మనదేశ విదేశీ వాణిజ్య భాగస్వాములలో చైనా, అమెరికా ఒకటి రెండు స్థానాలలో ఉంటున్నాయి. ట్రంప్ ఎన్ని మాటలు మాట్లాడినా అమెరికా అధ్యక్షుడు భారత్‌కు మిత్రుడని, రెండుదేశాల సంబంధాలు మరింతగా విస్తరిస్తాయని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వంటివారు పొగుడుతూనే ఉన్నారు. హెచ్1బి వీసాల గురించి అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. గడచిన పదేండ్లలో చూస్తే అవి తగ్గాయి తప్ప పెరగలేదు. అమెరికా విధాన జాతీయ సంస్థ (ఎన్ఎఫ్ఏపి) సమాచారం ప్రకారం 2014-15లో ఉన్న వీసాల సంఖ్యతో పోలిస్తే ఎనిమిదేండ్ల కాలంలో 75శాతం తగ్గాయి, అమెరికాలోని మనదేశ కంపెనీల రిక్రూట్‌మెంట్లు కూడా తగ్గాయి. అమెరికాకు అగ్రస్థానమే తన లక్ష్యం అని చెబుతున్న ట్రంప్ అధ్యక్షుడుగా కొలువు తీరాక నిజంగా ఏం చేస్తాడో చూడాల్సి ఉంది.

## జెపిసికి జమిలి ఎన్నికల బిల్లు




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ప్రవేశపెట్టిన 129వ రాజ్యాంగ సవరణ (వన్ నేషన్- వన్ ఎలక్షన్) బిల్లును శుక్రవారం లోక్‌సభ సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపింది. సభను వాయిదా వేయడానికి ముందు జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులను జెపిసికి సిఫార్సు చేసే తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. జెపిసి కమిటీలో 27 మంది లోక్‌సభ సభ్యులు కాగా, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. బిజెపికి చెందిన అనురాగ్ ఠాకూర్, పి.పి. చౌదరీలు, కాంగ్రెస్ నుండి ప్రియాంక గాంధీలు జాయింట్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. జెపిసికి 12మంది సభ్యులను ప్రతిపాదించే తీర్మానాన్ని వాయిస్ ఓటుతో రాజ్యసభ ఆమోదించింది. బిజెపి నుండి ఘన్‌శ్యామ్ తివారీ, భువనేశ్వర్ కలిత, డా.కె. లక్ష్మణ్, కవితా పాటిదార్, జెడి(యు) నుండి సంజయ్ కుమార్ ఝా, కాంగ్రెస్ నుండి రణదీప్ సుర్జేవాలా, ముకుల్ వాస్నిక్, టిఎంసి నుండి సాకేత్ గోఖలే, డిఎంకె నుండి పి. విల్సన్, ఆప్ నుండి సంజయ్ సింగ్, బిజెడి నుండి మానస్ రంజన్ మంగరాజ్, వైఎస్ఆర్‌సిపి నుండి విజయ్ సాయి రెడ్డిలను రాజ్యసభ ప్రతిపాదించింది. జమిలి ఎన్నికలను అనుమతించే రెండు బిల్లులను మంగళవారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు భారత రాజ్యాంగ నిర్మాణానికి విరుద్ధమని ప్రతిపక్షాలు ముక్తకంఠంతో వ్యతిరేకించాయి. ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి (జెపిసి)కి పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

## పార్లమెంట్ ఉభయసభలు నిరవధిక వాయిదా



న్యూఢిల్లీ : బి.ఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసనలతో శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఉదయం సభ ప్రారంభం కాగానే లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా పార్లమెంట్ గేట్ల వద్ద నిరసనలు చేపట్టకూడదని అల్టిమేటం జారీ చేశారు. సభను వాయిదా వేసే సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా ఉన్నారు. శుక్రవారం ఉదయం కూడా పార్లమెంట్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఇండియా బ్లాక్ ఎంపీలు నిరసన చేపట్టారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విజయ్ చౌక్ వద్ద కూడా ప్రతిపక్ష ఎంపిలు ఆందోళనకు చేపట్టారు. జమిలి ఎన్నికల ముసాయిదాను జెపిసికి పంపాలన్న తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను స్పీకర్ ఓం బిర్లా కోరారు. ఆ బిల్లును ప్రవేశ పెట్టిన తర్వాత సంయుక్త పార్లమెంటరీ కమిటీకి జమిలి ఎన్నికల బిల్లును పంపారు. ఆ తర్వాత సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనతో ఛైర్మన్ జగదీప్ దన్‌ఖర్ రాజ్యసభను నిరవధిక వాయిదా వేశారు.

## భారత్‌లోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచిన ఢిల్లీ



న్యూఢిల్లీ : భారత్‌లోనే అత్యంత కలుషిత నగరంగా దేశ రాజధాని ఢిల్లీ నిలిచినట్లు అధికారిక డేటా తెలిపింది. ఢిల్లీలో శుక్రవారం ఉదయం కూడా వాయు నాణ్యతా సూచీ (ఎక్యూఐ) పేలవమైన కేటగిరీలోనే కొనసాగింది. గత ఐదు రోజుల నుండి ఢిల్లీలో ఎక్యూఐ పేలవంగానే కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఉదయం 24 గంటల సగటు వాయు నాణ్యతా సూచి 433గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) తెలిపింది. ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) సూచించిన పరిమితి కన్నా 17 రెట్లు ఎక్కువగా ఉందని వెల్లడించింది. సిపిసిబి ప్రకారం.. ఢిల్లీలో పిఎం2.5 ( ప్రధాన కాలుష్య కారకం) స్థాయి గురువారం ఉదయం 8.00గంటలకు క్యూబిక్ మీటరుకు 255.3 మైక్రో గ్రాములుగా ఉంది. ఇది డబ్ల్యుహెచ్ఓ సూచించిన 15 మైక్రోగ్రాముల పరిమితి కన్నా 17.02 రెట్లు ఎక్కువ. ఈ కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులతో పాటు ప్రజల్లో ఊపిరితిత్తుల వ్యాధులతో పాటు శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్‌ను ఖండించిన ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ : లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై దాఖలైన ఎఫ్ఐఆర్‌పై కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. ఎఫ్ఐఆర్‌పై శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. దేశం మొత్తం చూస్తోందని, రాహుల్‌గాంధీపై ఇప్పటికే అనేక కేసులు పెట్టారు. అసత్యాలతో మరో కొత్త ఎఫ్ఐఆర్ తీసుకువచ్చారని అన్నారు. ఇది వారి నిస్సహాయ స్థితికి నిదర్శనమని అన్నారు. పార్లమెంటులో జరిగిన గొడవకు సంబంధించి ఢిల్లీ పోలీసులు గురువారం ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. రాహుల్‌పై కేసు ప్రధాన అంశం నుండి దృష్టి మళ్లించడమేనని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ పేర్కొన్నారు. హెూంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలను దారి మళ్లించే వ్యూహం తప్ప మరొకటి కాదని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ కేసు అంబేద్కర్ వారసత్వాన్ని కాపాడినందుకు రాహుల్‌కి దక్కిన గౌరవ చిహ్నమని (బ్యాడ్జ్ ఆఫ్ ఆనర్) అన్నారు. బిజెపి రాజకీయ కక్షతో ఇప్పటికే రాహుల్ 26 కేసులను ఎదుర్కొంటున్నారు. ఈ తాజా ఎఫ్ఐఆర్ రాహుల్‌ను ఆర్ఎస్ఎస్-బిజెపి పాలనకు వ్యతిరేకంగా నిరోధించదని అన్నారు. తమపై భౌతిక దాడికి పాల్పడిన బిజెపి నేతలపై కాంగ్రెస్‌కు మహిళా ఎంపిలు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లపై మాత్రం ఢిల్లీ పోలీసులు చర్యలు తీసుకోలేదని ఎత్తిచూపారు. మహిళా ఎంపిల ఎఫ్ఐఆర్‌లపై ఢిల్లీ పోలీసులు చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు.

# అణ్వస్త్ర ప్రమాదం



ప్రపంచవ్యాప్తంగా ఆయుధ పోటీ క్రమంగా పెరుగుతుండటం ఆందోళనకరం. ఉక్రెయిన్‌కు అమెరికా సరఫరా చేసిన దీర్ఘకాలిక క్షిపణులు రష్యా భూభాగంపై ప్రయోగించేందుకు అనుమతిస్తూ అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఫర్మానా జారీచేయడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. ఆ వెనువెంటనే ఉక్రెయిన్ కొన్ని క్షిపణులను రష్యాపై వేసింది కూడా. దీన్ని అమెరికా ప్రత్యక్ష దాడిగా భావిస్తామని, అణ్వస్త్ర వినియోగ విధానంలో మార్పులు చేస్తామని రష్యా వెల్లడించడం ఓ ప్రమాదకరమైన మలుపు. దీంతో అణ్వస్త్ర ముప్పు మరోసారి తెరమీదకు వచ్చింది. అణ్వస్త్ర పరిమితి ఒప్పందాలను తాము ఖాతరు చేయబోమని, అవి కాలగర్భంలో కలిసిపోయినట్టేనని రష్యా సైనికదళాల ప్రధానాధికారి జనరల్ వాలెరీ గెరాసిమోవ్ తేల్చిచెప్పడం గమనార్హం. పాశ్చాత్య ప్రపంచంపై నమ్మకం సన్నగిల్లడమే ఇందుకు కారణమని ఆయన తేల్చి చెబుతున్నారు. 2002లో విధ్వంసక క్షిపణుల ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడంతో అగ్రరాజ్యాల మధ్య ఆయుధ పోటీకి బీజం పడింది. అప్పటినుంచి ఒకదాని తర్వాత ఒకటిగా ఆయుధ పరిమితి ఒప్పందాలన్నీ కుప్పకూలుతూ వచ్చాయి. చివరగా మిగిలిన వ్యూహాత్మక ఆయుధ పరిమితి ఒప్పందం గడువు 2026 ఫిబ్రవరిలో ముగిసిపోతుంది. అంటే గత 50 సంవత్సరాల చరిత్రలో బడా అణ్వస్త్ర దేశాల మధ్య ఎలాంటి ఒప్పందాలు లేని పరిస్థితిని ప్రపంచం ఎదుర్కోబోతున్నది. రష్యా చేసిన ప్రకటనతో అది అంతకంటే ముందే జరిగిపోతుందేమోననే భయాలు వెంటాడుతున్నాయి. నేటిరోజుల్లో అణ్వస్త్ర సమస్య అనేది అమెరికా రష్యాలకే పరిమితం కాలేదు. చైనా కూడా ఆయుధపోటీలోకి దూకుడుగా దిగడంతో పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా తయారైంది. ఈ సరికే చైనా 500 అణ్వస్త్రాలు పోగేసుకున్నట్టు ఒక లెక్క. దశాబ్దం చివరి నాటికి ఆ సంఖ్యను వెయ్యికి, 2035 నాటికి అమెరికా, రష్యాలతో సమానంగా 1,500కు పెంచాలని చూస్తున్నది. దీనివల్ల అణ్వాయుధ పరిమితి చర్చల్లో పాల్గొనాల్సిన దేశాల సంఖ్య రెండు నుంచి మూడుకు పెరుగుతుంది. అణ్వస్త్రాల సమస్య భారత్ తలుపు తడుతున్న సూచనలూ కనిపిస్తున్నాయి. పొరుగున ఉన్న పాక్, చైనాలు ప్రకటిత అణ్వస్త్ర దేశాలు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజా తిరుగుబాటు ఫలితంగా షేక్ హసీనా ప్రధాని పదవి కోల్పోయి దేశం వదిలి పారిపోయిన తర్వాత భారత వ్యతిరేక శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత సెప్టెంబర్‌లో షహీదుజ్జమాన్ అనే వివాదాస్పద ప్రొఫెసర్ బంగ్లా-పాక్ మధ్య అణ్వస్త్ర రక్షణ ఒప్పందం కుదిరితే బాగుంటుందని చేసిన సూచన సంచలనం కలిగించింది. సాధ్యాసాధ్యాల సంగతి అటుంచితే ఇది భారత్‌కు వ్యూహాత్మకంగా ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. అణుయుద్ధం ఎప్పుడు, ఎవరి మధ్యన జరిగినా విజేతలంటూ ఎవరూ మిగలరనేది నిర్వివాదాంశం. మూడు దశాబ్దాలుగా ఒప్పందాలు కలిగించిన భరోసా అంతమైపోతున్నది. 1962లో క్యూబా సంక్షోభం తర్వాత మళ్లీ అణ్వస్త్రాల ఉపయోగం గురించిన మాటలు వినవస్తున్నాయి. ఇది ఎటు దారితీస్తుంది!

# ప్రశ్నించడమూ తప్పేనా!



కడుపులో కత్తెర్లు నోట్ల శెక్కరలు అని పెద్దలు ఉత్తగనే అనలేదు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన తీరే అందుకు సజీవ సాక్ష్యం. ఎన్నికలకు ముందు హస్తం నేతలు తియ్యటి మాటలు చెప్పారు. తాము భూమ్మీద కాదు, మాట మీద నిలబడే మనుషులమని అన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు పీసీసీ అధ్యక్షుడి హెూదాలో రేవంత్‌రెడ్డి మరో గ్యారెంటీ కూడా ఇచ్చారు. అదే ప్రజాపాలనలో ఎవ్వరైనా ప్రశ్నించొచ్చని. కానీ, నేడు అవేవీ అమలు కావడం లేదు. కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనే అందుకు రుజువు. ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులే కేసులు. 'మాటలు మస్తుగ చెప్తం. కానీ, వాటిని అమలు చేస్తమా? హామీలు అమలు చేయాలని మమ్మల్నే ప్రశ్నిస్తారా? మీరు ప్రశ్నిస్తే మేం ఊరుకుంటమా?' అన్నట్లు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారశైలి. హస్తం ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపుతూ, ఇదేమిటని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై ఏడాదిలోనే సుమారు 90కి పైగా కేసులు నమోదయ్యాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో నాటి ఉమ్మడి ప్రభుత్వమూ ఇంతలా కేసులు పెట్టలేదు. అంతేకాదు, బీఆర్ఎస్ నాయకులను జైలుకు పంపిస్తామని పాలకులు బాహాటంగా చెప్తున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రితో పోటీపడి మరీ మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మొన్నటివరకు ప్రజావిజయోత్సవాలు అంటూ హడావుడి చేసింది. కానీ, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గత ప్రభుత్వాన్ని దూషించని రోజు లేదు. సమయం, సందర్భం లేకుండా విమర్శలు, ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. నాయకుల ఇండ్లలో చిన్న శుభకార్యం జరిగినా కూడా కేసులు పెట్టాలని చూస్తున్నారు. ఏదో సాకుతో ఇరుకునపెట్టి, ఇబ్బందుల పాల్జేయాలనేది ఈ ప్రభుత్వ కుట్రలా అనిపిస్తున్నది. అందులో భాగంగానే రైతుల పక్షాన మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులందరిపై కేసులు నమోదు చేశారు. మొన్నటివరకు హరీశ్‌రావుపై కేసులంటూ లీకులిచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌పై విచారణ అంటూ హంగామా చేస్తున్నారు. ఇక జైలుకు వెళ్లడం ఖాయమంటూ కాంగ్రెస్ నేతలు జోస్యం చెప్తున్నారు. వారిట్లా చెప్పడం పోలీసులు కేసులు నమోదు చేయడం వెంటవెంటనే జరిగిపోతున్నాయి. తమది ప్రజాపాలన అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ నాయకులు అడుగడుగునా రాజ్యాంగస్ఫూర్తిని ఉల్లంఘిస్తున్నారు. పైగా నిత్యం నీతులు చెప్తున్నారు. ఆర్టికల్ 19 ప్రసాదించిన భావప్రకటన స్వేచ్ఛ బహిరంగంగా ఉల్లంఘనలకు గురవుతూనే ఉన్నది. అంతేకాదు, ఆర్టికల్ 14 కూడా దుర్వినియోగం అవుతున్నది. గౌరవంగా, భద్రంగా జీవించే హక్కును మన రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించింది. అయినప్పటికీ, హైడ్రా పేరుతో ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే ఇలా చేస్తే ఎవరికి చెప్పుకోవాలి? ఆర్టికల్ 21 ప్రసాదించిన జీవించే హక్కును కూడా కాలరాశారు. లగచర్ల ఘటనే అందుకు నిదర్శనం. ఓటేసిన పాపానికి తాము ఇన్ని ఇబ్బందులు పడాల్సి వస్తోందని, ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని బతకాల్సి వస్తోందని అక్కడి ప్రజలు మీడియా ముఖంగానే చెప్పిన విషయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉన్నది. ఇక ఈ ఏడాది పాలనలో ప్రభుత్వ పెద్దలు మాట్లాడిన భాష గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. దుర్భాషా దుర్గంధాన్ని తెలంగాణ ప్రజలు భరిస్తున్నారనే విషయం తేటతెల్లం అయింది. కండ్లు పీకుత, కడుపుల పేగులు తీస్త, కనుగుడ్లతో గోటీలాడుకుంట.. ఈ తరహా భాష సచివుల నోటి నుంచి వచ్చింది. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కంటే విపక్షంపై దుమ్మెత్తిపోయడమే ప్రధాన ఎజెండాగా ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తున్నది. అందుకే సమయం, సందర్భం లేకుండా గత ప్రభుత్వ పెద్దలపై దుమ్మెత్తిపోస్తున్నారు. వారి వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూస్తున్నారు. మంత్రులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ సర్కార్ చేసిన అప్పులు లక్ష కోట్లను మించిపోయాయి. ఇప్పటివరకు ఒక్క కొత్త పథకమూ ప్రకటించలేదు. పాత వాటికి నిధులు కేటాయించడం లేదు. ఉద్యోగ, ఉపాధి కల్పించకుండా వందల కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి మీడియాలో ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు. తమ డబ్బా తామే కొట్టుకుంటున్నారు. అంతేతప్ప, పేదల గురించి పాలకులకు సోయి లేదు. ఈ పాలనలో తెలంగాణ సోయి లేదు. తెలంగాణ ఆత్మ లేదు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం ఇసుమంత కూడా లేదని ప్రజలు బాహాటంగా చెప్తున్నారు. కరెంటు, నీళ్లు, ఎరువులు, విత్తనాలు, రైతులకు మద్దతు ధర తదితర అంశాల్లో గడిచిన పదేళ్లలో వచ్చిన మార్పును ప్రజలు గమనించారు. ప్రభుత్వం మారగానే మళ్లీ తమకు మునుపటి కష్టాలు వస్తున్నాయని వేదన చెందుతున్నారు. ప్రజాపాలన అని చెప్తున్నారు కానీ, అక్కడ ప్రజలు లేరు, ప్రజల అభీష్టం అసలే లేదు. కేవలం తామే అన్న రీతిలో జరుగుతున్న పాలన ఉందనేది ప్రజల అనుభవం చెప్తున్న విషయం. మొత్తంగా చెప్పాలంటే కాంగ్రెస్ పాలనలో ప్రజల జీవించే హక్కు, వాక్ స్వాతంత్ర్యపు హక్కు హరించబడుతున్నాయని మాత్రం చెప్పక తప్పదు.

# చర్చ అంటేే భయమెందుకు?



ఫార్ములా- ఈ రేస్ విషయంలో తనపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సరైన సందర్భంలో, సరైన రీతిలో స్పందించారు. స్పందించడమే కాదు, ఏకంగా చర్చ పెట్టాలని స్పీకర్‌కు లేఖ రాసి విజ్ఞప్తి చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత ఇరుకున పెట్టారు. అంతేకాదు, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి, సభలోనే చర్చ పెట్టాలని సీఎం రేవంత్‌కు బహిరంగంగా సవాల్ విసరడం మరో డేరింగ్ స్టెప్. బహుశా కేటీఆర్ నుంచి ఇలాంటి సవాల్ వస్తుందని కాంగ్రెస్ పార్టీ గాని, రేవంత్‌రెడ్డి అండ్ కోటరీ గాని ఊహించలేదేమో. కేటీఆర్ సవాల్‌తో ఇప్పుడు కాంగ్రెస్‌లో కొత్త టెన్షన్ మొదలైంది. అసలే ఏడాదిగా అధికార పార్టీ అనేక ఇబ్బందులు పడుతోంది. ప్రభుత్వ వ్యూహాలన్నీ బూమరాంగ్ అవుతున్నాయి. ప్రతిపక్షాన్ని ఎదుర్కోవడంలో అధికార కాంగ్రెస్ విఫలమవుతోంది. ఇదెవరో గాలినపోయే గన్నారావు చెబుతున్న మాటలు కావు, ఏకంగా తెలంగాణలో ఏఐసీసీ ఇన్‌చార్జ్, హైకమాండ్ దూత అయిన దీపాదాస్ మున్షీ అనేక సందర్భాల్లో చెప్పిన మాటలివి. నిన్నటికి నిన్న హైదరాబాద్‌లో కాంగ్రెస్ పరిస్థితి మరీ దయనీయంగా ఉందని.. కేటీఆర్, హరీశ్‌రావును దీటుగా ఎదుర్కొనే నాయకుడు కాంగ్రెస్‌లో లేదని ఆమె కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. అంతేకాదు, హైదరాబాద్ ప్రజలను, వారి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడారు. అది వేరే సంగతి. అంతకుముందు ఢిల్లీ నుంచి వచ్చి రాష్ట్రంలో ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే క్రమంలో కాంగ్రెస్ ఎ లా వెనుకబడి పోతోందో వర్క్‌షాప్ పెట్టి మరీ చెప్పారు. ప్రజల దృష్టిలో విపక్షాలను విలన్లుగా, విఫల నేతలుగా చిత్రీకరించే ప్రయత్నంలో అధికార పార్టీ నేతలే విలన్లుగా మిగిలిపోతున్నారు. ఈ అంశం, ఆ అంశం అన్న తేడా లేకుండా ప్రతి విషయంలోనూ అధికార పార్టీపై ప్రతిపక్షం పైచెయ్యి సాధిస్తోంది. ఇప్పుడు ఫార్ములా- ఈ రేస్ విషయంలో కేటీఆర్‌ను కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకున్నది. కానీ, జరుగుతున్న పరిణామాలు గమనిస్తే మళ్లీ ఆ పార్టీకి చుక్కెదురు అవుతుందనిపిస్తోంది. కాళేశ్వరం, విద్యుత్ ఒప్పందాల అంశంలో కేసీఆర్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఫార్ములా-ఈ రేస్ విషయంలో కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని చేతులు కాల్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఫార్ములా- ఈ రేస్‌లో అవినీతి జరిగిందని, అందులో అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఎప్పటినుంచో కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. లీక్ వార్తలతో ప్రాపగాండా చేస్తోంది. ఇదిగో కేటీఆర్ అరెస్టు, అదిగో అంటూ కొన్ని నెలలుగా పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం ఆనవాళ్లు లేకుండా చేస్తానని, కేసీఆర్ గుర్తులు లేకుండా చేస్తానని రేవంత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ క్రమంలోనే మొదటి ఏడాది గత ప్రభుత్వాన్ని ప్రజలకు దగ్గర చేసిన పథకాలపై విష ప్రచారం, తప్పుడు ఆరోపణలు చేసి అరెస్టులంటూ ఊదరగొట్టారు. ఆ ప్రయత్నాలన్నీ బూమరాంగ్ కావడమే కాదు, మళ్లీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలు బలంగా కోరుకునేలా చేశాయి. ఇప్పుడేమో పర్సనల్‌గా కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. అయితే తాజాగా ఫార్ములా- ఈ రేస్ కేసు విషయమై కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం, మంత్రులపై ఇంటాబయట కేటీఆర్ పోరు ఎక్కువైంది. ఆ ఫ్రస్టేషన్ ముఖ్యమంత్రి, మంత్రులు మాటల్లో అనేక సందర్భాల్లో బయటపడుతూనే ఉంది. ఒకవైపు ఇంటి పోరు, మరోవైపు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయాలని ప్రజల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మధ్య ప్రభుత్వ పెద్దలు కొట్టుమిట్టాడుతున్నారు. ఫ్రస్టేషన్‌లో మనిషి విచక్షణ కోల్పోయి మాట్లాడతాడని, ఎప్పుడూ ఏ నిర్ణయం తీసుకుంటారో.. సమయం, సందర్భం లేకుండా వారి వ్యవహారశైలి ఉంటుందని సైకాలజిస్టులు చెబుతుంటారు. ముఖ్యమంత్రి, మంత్రులు కూడా మనుషులే కదా. ఫార్ములా- ఈ రేస్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, అధికారుల పాత్ర కూడా ఏమీ లేదని, తానే స్వయంగా తన మంత్రిత్వ శాఖ నుంచి నగదును నిర్వాహకులకు ట్రాన్స్‌ఫర్ చేసినట్టు కేటీఆర్ పలుమార్లు చెప్పారు. ఇందులో ఎలాంటి తప్పు జరగలేదని కేటీఆర్ చాలా సందర్భాల్లో స్పష్టం చేశారు. అయితే, తాజాగా కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ, విద్యుత్ ఒప్పందాలపై విచారణ కమిషన్ల పేరుతో కాంగ్రెస్ మొదటి ఏడాది కాలం వెళ్లదీసింది. ఒట్లు, తిట్లు, బూతులతో పాలనను గాలికొదిలేశారు. ఇప్పుడు ఫార్ములా- ఈ రేస్ కేసులో కేటీఆర్ చుట్టూ రాజకీయాలు తిప్పుతూ రెండో ఏడాది కూడా గ్యారెంటీలు అమలు చేయకుండా కాలం వెళ్లదీసే వ్యూహాల్లో అధికార పార్టీ నేతలు ఉన్నారు. ఫార్ములా-ఈ రేస్ విషయంలో ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై కేటీఆర్ మొదటి నుంచి సవాల్ విసురుతూనే ఉన్నారు. లీక్ వార్తలతో కేటీఆర్‌ను భయపెట్టేందుకు సర్కారు ఎంత కఠినంగా వ్యవహరించాలని చూస్తుందో అంతే కఠినంగా తప్పు చేస్తే అరెస్టు చేసుకోవాలని కేటీఆర్ ధైర్యంగా సవాల్ చేస్తున్నారు. తాజాగా కేసుకు ముందే దమ్ముంటే అసెంబ్లీ సమావేశాల్లో ఫార్ములా- ఈ రేస్‌పై చర్చ పెట్టాలని ఏకంగా స్పీకర్‌కు, సీఎంకు లేఖ రాసి అధికార పార్టీని కేటీఆర్ ఇరుకున పెట్టారు. ఈ క్రమంలో అధికార పార్టీని డిఫెన్స్‌లో పడేశారు. కేటీఆర్ డిమాండ్ చేసినట్టు సభలో చర్చ పెడితే వాస్తవాలు తెలంగాణ సమాజానికి తెలుస్తాయి. ఒకవేళ సభలో చర్చకు పెట్టకపోతే ఇన్ని రోజులు కేటీఆర్‌పై ప్రభుత్వం చేసిందంతా తప్పుడు ప్రచారం అని జనాలకు అర్థమైపోతుంది. అందుకే, అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయంలో కేటీఆర్‌పై కేసు పెట్టించి, లగచర్ల రైతుల విడుదల విషయం మీడియాలో ప్రచారానికి నోచుకోకుండా మరో డైవర్షన్ ఎత్తుగడకు కాంగ్రెస్ సర్కార్ పాల్పడింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com